నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
23 జూలై
2024
పేజీలు 8

# అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్



## ఇంకా తానే సీఎం అనే భ్రమలోనే జగన్

- జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎద్దేవా
- ఇంకా ఆయనకు తత్వం బోధపడలేదు
- వినుకొండ హత్యకు రాజకీయ రంగు
- కుట్రలకు తెరలేపితే ఇక అంతే సంగతులు

**అమరావతి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ కు ఇంకా తత్వం బోధపడలేదని అన్నారు జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ . కొత్త ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా గడవక ముందే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వినుకొండలో చోటుచేసుకున్న గ్రూపు తగాదాకు రాజకీయ రంగు పులిమారని విమర్శించారు. అవాస్తవాలను చెపుతూ కుట్రలకు తెర లేపుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికీ తానే సీఎం అని జగన్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎల్లకాలం సీఎంగానే ఉంటాననే భ్రమల్లోంచి జగన్ ను ప్రజలు బయటపడేశారని చెప్పారు. చంద్రబాబుకు తాను, తమ పార్టీ సంపూర్ణంగా సహకరిస్తుందని తెలిపారు. రాష్ట్ర పురోగతికి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా పూర్తిగా మద్దతిస్తామని చెప్పారు.

# లైంగిక వేధింపులు నివారించాలి

- పనిచేసే ప్రదేశాల్లో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి
- జిల్లా స్థాయిలో ఇప్పటికే స్థానిక కమిటీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్**

జిల్లాలోని అన్ని పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నివారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు చట్టం 2013 గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలపై మిగతా 2వ పేజీలో

# గుంటూరులో పురుగుమందుల అమ్మకాలు నిలిపివేత



**విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు రూ.10.48 లక్షల విలువ చేస్తే పురుగుమందు ల అమ్మకాలు నిలిపివేత**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో పురుగు మందుల.. గిడ్డంగులపై విజిలెన్స్ & ఎన్ఫోర్సు మెంట్ అధికారుల తనిఖీలు సోమవారం తనిఖీలు చేశారు. రూ. 10.48 లక్షల విలువ గలిగిన పురుగుమందుల అమ్మకాల ను నిలిపి వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం గుంటూరు నగరములోని పురుగుమందుల గిడ్డంగులలో వ్యవసాయ శాఖ వారి అనుమతులు లేకుండా పురుగుమందులను మిగతా 2వ పేజీలో

# హాయ్ జగన్..

- జగన్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చిన రఘురామకృష్ణరాజు
- ప్రతిరోజూ అసెంబ్లీకి రావాలంటూ హితవు
- సానుకూలంగా స్పందించిన జగన్
- జగన్ పక్కనే తనకు సీటు కేటాయించాలని మంత్రి పయ్యావులకు వినతి



**అమరావతి, మేజర్ న్యూస్ :** ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పై ప్రతిరోజు విమర్శలు గుప్పించే టీడీపీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఆయనతో ముచ్చటించారు. జగన్ అసెంబ్లీ ఆవరణలోకి వచ్చే సమయానికి అప్పటికే అక్కడ ఉన్న రఘురామరాజు%ొ% 'హాయ్ జగన్' అని పలుకరించారు. జగన్ ముందుకు కదిలిన తర్వాత ఆయనతో పాటు వెళ్లి, ఆయన వరుసలో కూర్చున్నారు. కాసేపట్లో గవర్నర్ ప్రసంగం ప్రారంభమవు తుందనగా లేచి వెళ్లి జగన్ పక్కన రఘురామరాజు కూర్చున్నారు. జగన్ భుజంపై చేయి వేసి మాట్లాడారు. ప్రతి రోజు అసెంబ్లీకి రావాలని జగన్ కు చెప్పారు. దీనికి సమాధానంగా జగన్ మాట్లాడుతూ.. రోజూ అసెంబ్లీకి వస్తాను, మీరే చూస్తారని అన్నారు. ఆ తర్వాత రఘురామ అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ%ొ% అసెంబ్లీకి ప్రతిరోజు రావాలని జగన్ కు చెప్పానని రఘురాజు మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకపోతే మజా ఏముంటుందని అన్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలో వెళ్తున్న శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ తో మాట్లాడుతూ.. అసెంబ్లీలో జగన్ పక్కనే తనకు సీటు కేటాయించాలని కోరారు. దీనికి సమాధానంగా అలాగేనని కేశవ్ నవ్వుతూ చెపుతూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత జగన్ పక్క సీటును మీరు ఎందుకు కోరుకుంటున్నారని రఘురామరాజును మీడియా ప్రశ్నించగా%ొ% మజా ఉంటుందని, మీరే చూస్తారుగా అని వ్యాఖ్యానించారు. జగన్ ను రోజూ ర్యాగింగ్ చేస్తారా? అని పక్కనే ఉన్న మరో ఎమ్మెల్యే ప్రశ్నించగా ర్యాగింగ్ చేస్తానో, మరేం చేస్తానో మీరే చూస్తారుగా అని అన్నారు. జగన్ కు షేక్ హ్యాండ్ ఎందుకిచ్చారని మీడియా ప్రశ్నించగా%ొ% అది తన ధర్మం అని చెప్పారు. మీ షేక్ హ్యాండ్ పట్ల జగన్ పాజిటివ్ గా రెస్పాండ్ కాలేదని మరికొందరు ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించగా.. జగన్ ఎలా రెస్పాండ్ అయినా, ఆయనకు షేక్ హ్యాండ్ ఇవ్వడం తన ధర్మమని అన్నారు. అసెంబ్లీలో జగన్ పక్కన తనకు సీటు కేటాయిస్తే ఆయనకు అన్ని విషయాలు మిగతా 2వ పేజీలో



## సీసీ రోడ్లు, డ్రైయిన్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 42వ డివిజన్లోని నవభారత్ నగర్ నాలుగో లైన్ లో సీసీ రోడ్లు, డ్రైయిన్లు ప్రారంభించారు. వికాస్ నగర్ ఒకటో లైన్లో రోడ్లు డ్రైయిన్లను ప్రారంభించారు. నవభారత్ నగర్ ఒకటో లైన్ 2వ అడ్డ రోడ్డులో సిసి రోడ్డుకు 22 లక్షల రూపాయల అంచనాలతో పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్థానిక కార్పొరేటర్ వేములపల్లి శ్రీరాంప్రసాద్ (బుజ్జి)తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాలుగా నవభారత్ నగర్ లో రోడ్లు మరియు డ్రైయిన్లు కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని నియోజకవర్గ మొత్తం ఇదే పరిస్థితి కనిపిస్తుందని, నవభారత్ నగర్ లో కూడా మంచినీటి ఎద్దడి ఉండటం చూస్తుంటే అభివృద్ధిని గత ప్రభుత్వం మరిచినట్లు ఉందని ఎద్దేవా చేశారు. వారం రోజులలో అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా నియోజకవర్గం మొత్తం రోడ్లు డ్రైన్లు బాగు చేయటానికి అవసరమైన నిధుల అంచనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి శ్రీనివాసరావు, కిరణ్ కుమార్ రెడ్డి,రాధాకృష్ణ, శ్రీనివాస్, బోసు, తిలక్, పున్నయ్య చౌదరి, బంగారు బాబు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలికి రక్తదానం చేసిన యువకుడు

### జర్నలిస్ట్ డైరీలో వార్త కు స్పందన..

**మంగళగిరి, టౌన్ మేజర్ న్యూస్ :** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యర్రబాలెం కు చెందిన పాశం లక్ష్మమ్మ అనే వృద్ధురాలు ఆపరేషన్ కు రక్తం కావాలని ఆమె కుటుంబ సభ్యులు రక్త దాతలను జర్నలిస్ట్ డైరీ ద్వారా అభ్యర్థించారు. దీంతో మంగళగిరి శాలివాహన పేటకు చెందిన బాపనపల్లి అశోక్ అనే యువకుడు స్పందించి సోమవారం గుంటూరు ప్రభుత్వ హాస్పటల్కు వెళ్లి వృద్ధురాలికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అశోక్ ను వృద్ధురాలి కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

## హాయ్ జగన్..

(మొదటి పేజీ తరువాయి)

పూసగుచ్చినట్లు చెపుతానని తెలిపారు.

**శాంతి భద్రతలపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదం..**

రాష్ట్రంలో శాంతిభద్రతలపై జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు ఉండి ఎమ్మెల్యే. ఢిల్లీలో ధర్నా చేస్తానని అంటున్నారని, ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని అంటున్నారని.. అసలు జగన్ చేస్తున్న ఈ డిమాండ్ ఏమిటో తనకు అంతుపట్టకుండా ఉందని చెప్పారు. వినుకొండలో జరిగిన హత్యను ఒక పెద్ద సమస్యగా చిత్రీకరిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో జగన్ కు ప్రజాభిమానం తగ్గలేదని చూపించుకు నేందుకు కొందరికి డబ్బులిచ్చి, వారిని తీసుకొచ్చి, వారితో జగన్ కు దండాలు పెట్టించి, వాటిని పత్రికల్లో రాయించు కుంటున్నారని విమర్శించారు. నాగార్జునసాగర్ నిర్మాణానికి భూములు, నిధులు ఇచ్చిన రాజా వాసిరెడ్డి రామగోపాల్ కృష్ణ మహేశ్వరప్రసాద్ విగ్రహాన్ని ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేయాలని ఆర్ఆర్ఆర్ డిమాండ్ చేశారు.

## లైంగిక వేధింపులు నివారించాలి

(మొదటి పేజీ తరువాయి)

లైంగిక వేధింపులు నివారించేందుకు ప్రభుత్వం 2013లో చట్టం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హోమ్లు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు హాస్పిటల్ లు,సహకార సంస్థలు, విద్యాసంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధి ప్రదేశాలు, బ్యాంకులు తదితర అన్ని పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించే ఉద్దేశంతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక కమిటీని కూడా ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. కమిటీల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 29 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. మహిళల పట్ల లైంగిక వేధింపులుగాని, భౌతిక రూపంలో గానీ సంభాషణ రూపంలో గానీ ఇతరత్రా వేధించినట్లయితే అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, ఐసిడి ఎస్పిడి సువర్ణ, డి.ఎస్.ఓ. పార్వతి, డిఎంహెచ్ఓ డాక్టర్ గీత బాయి, కెఆర్ఆర్సిఎస్ డి సి శ్రీదేవి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎగొట్టడానికే వైకాపా ధర్నాలు

- చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో శాంతిభద్రతలపై చర్చకు రావాలి
- జగన్‌రెడ్డిని సవాల్ చేసిన మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జగన్‌రెడ్డి ఐదేళ్ల విధ్వంసకర, భయానక పరిపాలన చూసిన జనం మొన్నటి ఎన్నికల్లో చావుదెబ్బకొట్టడంతో రాజకీయ అరణ్యవాసంలో చిక్కుకొని దిక్కుతోచని స్థితిలో అబద్దాలు, ధర్నాలతో ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలి... ప్రభుత్వాన్ని రద్దు చేయాలంటూ ఢిల్లీలో ధర్నాలు చేస్తానని జగన్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని, అసెంబ్లీ సమావేశాలు ఎగొట్టడానికే ఈ దిక్కుమాలిన ధర్నాలకు తెర తీశారని మండిపడ్డారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి 60 రోజులు కూడా గడవక ముందే రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని రాష్ట్రపతి పాలన విధించాలని ఢిల్లీలో జగన్ ధర్నాలు చేస్తానని ప్రకటించడం చూస్తుంటే అసలు ఆయన మనిషేనా అనే అనుమానం కలగకమానదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక



రాష్ట్రంలో 36 రాజకీయ హత్యలు జరిగాయంటూ నోటికొచ్చిన అంకెలతో అబద్దాలు చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న జగన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ హత్యలు అంటూ ప్రభుత్వానికి ఆపాదిస్తున్న జగన్‌కి నిజంగా చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే అసెంబ్లీలో శాంతిభద్రతలపై ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న శ్వేతపత్రంపై చర్చలో పాల్గొనాలని సవాల్ చేశారు. అబద్దాలు ప్రచారం చేసి రాజకీయంగా బతకడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డికి జనం గోరీకట్టినా బుద్ధి రావడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలు ఇంకా తన అబద్దాలు నమ్ముతారనే భ్రమలో జగన్‌రెడ్డి బతుకుతున్నారని, రాజకీయ డ్రామాలు రక్తికట్టించడంలో ఆయన అభినవనటుడిగా గుర్తింపు పొందారని మోహనకృష్ణ ఎద్దేవా చేశారు. ఐదేళ్ళ ప్రజల్లోకి రాని వ్యక్తి నేడు శవం కనిపించగానే శవాలపై వాలి శవరాజకీయాలు చేస్తున్నారని, జగన్ ఎన్ని ధర్నాలు చేసినా, తలకిందులుగా తపస్సుచేసినా మరోసారి నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్న విషయం తెలుసుకోవాలని మోహనకృష్ణ హితవు పలికారు.

# పంటలకు నష్టపరిహారం అందించండి



**తెనాలి, మేజర్ న్యూస్ :** వారం రోజులుగా నిరవధికంగా కురిసిన అత్యంత వర్షపాతం వల్ల తెనాలి పరిసర ప్రాంతాల్లో రైతులు వేద పద్ధతులు వేసిన వరి పంట నీళ్లలో మునిగి నాని కుళ్ళిపోయింది. రైతాంగం వేల రూపాయలు పెట్టుబడి పెట్టి. దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అలాగే కౌలు రైతులకు కూడా ప్రభుత్వం సహకారం అందించాలని ప్రతి కలువ రైతు ఎకరాకి 20 నుంచి 25 వేల రూపాయలు కవులు చెల్లించారని వారికి కూడా భరోసా కలిగించాలని కోరారు. అలాగే వ్యవసాయ శాఖ వారు ఎన్యుమరేషన్ ద్వారా నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా ప్రతి కవులు రైతుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని నాణ్యమైన విత్తనాలు ఉచితంగా అందించాలని వాన నీరు మురుగునీరు ఎప్పటికప్పుడు ప్రవాహం ద్వారా పోయేటట్లు కాలువలను ఆధునికరించాలని పంట ముంపు గురికాకుండా ఉండేలా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిబిఐ నాయకులు షేక్ హుస్సేన్ వలి బాబు ప్రసాద్. మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు మల్లా సాంబార్ రెడ్డి తో పాటుగా పలువురు రైతులు పాల్గొన్నారు.

## వైసీపీకి మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ బైబై



**నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కోల్పోయిన తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా, వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ రావు.. 2019లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగి గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన మద్దాలి గిరి.. ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ప్రస్తుతం వైసీపీ గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొందరు నేతలు పార్టీని వీడుతున్న తరుణంలో ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర పార్టీ అధ్యక్ష పదవితో పాటు వైసీపీ క్రియాశీలక సభ్యతానికి కూడా సోమవారం రాజీనామా చేశారు మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరి.. రాజకీయాలకు దూరంగా ఉండాలన్న ఆలోచనతోనే వైసీపీకి రాజీనామా చేసినట్లు చెబుతున్నారు.

### అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

# తెనాలికి చెందిన వైద్యురాలు మృతి



**తెనాలి టౌన్, మేజర్ న్యూస్ :** తెనాలి పట్టణం అయితా నగర్ ప్రాంతానికి చెందిన జట్టి హారిక అనే వైద్య విద్యార్థిని. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ గోకులంలో ఎంఎస్ చదువుతుంది. గత శుక్రవారం తన స్నేహితులతో కారులో ప్రయాణిస్తుండగా రోడ్డు ప్రమాదానికి గుర్తెంది. ఆమె ప్రయాణిస్తున్న కారు ముందు ఒక బైకర్ కింద పడటంతో ఆమె కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు దీంతో వెనకాల నుండి వచ్చిన మూడు కార్లు. ఆమె వాహనాన్ని బలంగా ఢీకొట్టాయి ఈ ప్రమాదంలో హారిక మరణించగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. హారిక మృతదేహాన్ని స్వస్థలం తెనాలి తీసుకువచ్చేందుకు. వారి కుటుంబ సభ్యులు భారత రాయబార కార్యాలయం. ను. సంప్రదింపులు జరుపుతున్నారు.

## గుంటూరులో పురుగుమందుల అమ్మకాలు నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముచున్నట్లు గుంటూరు విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులకు సమాచారం అందింది. దీంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ అధికారి కె. ఈశ్వర్ రావు పర్యవేక్షణలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో కలసి గుంటూరు నగరములోని ఏటుకూరు రోడ్ లో ఉన్న రెండు పురుగుమందుల గిడ్డంగులలో తనిఖీలు చేశారు. తొలుత గుంటూరు నగరము, ఏటుకూరు రోడ్ లోని శ్రీ పారిజాత ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ స్టోరేజ్ పాయింట్ లో నిల్వ ఉంచిన రెండు రకాల పురుగుమందుల గులికల బస్తాలపై ముద్రించిన వివరములు సరిగా లేనందు వలన , స్టాక్ బోర్డు నందు స్టాక్ వివరములు సరిగా వ్రాయ నందున వలన పురుగుమందుల చట్టము 1971 లోని రూల్ 17, 19 ను అతిక్రమించి నట్లు గుర్తించారు అక్కడ ఉన్న 38.195 మెట్రిక్ టన్నుల పురుగుమందుల గులికల అమ్మకాలను నిలుపుదల చేసినారు. వీటి విలువ మొత్తము రూ. 10,48,740/-గా ఉంటుందని గుర్తించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, వ్యవసాయ అధికారి కె కె.రమణ కుమార్, స్థానిక వ్యవసాయ అధికారి గౌతం ప్రసన్న , సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలతోనే.. మానవ మనుగడ.

### సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయంలో మొక్కలు నాటిన చిన్నారులు

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ సమాజ బాధ్యత అని, మొక్కల పెంపకం తోనే మానవ, జీవకోటి మనుగడ ఆధారపడి ఉందని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ జగదీష్ గుప్తా అన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కేంద్రీయ విద్యాలయం పాఠశాల విద్యార్థు లు సోమవారం స్కూల్ ఆవరణలో 4 వందల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను దెబ్బతీయ కుండా జీవకోటికి అవసరమైన ప్రాణవాయువు అందించే ప్రక్రియలో మొక్కలే కీలకమన్నారు. రాను రాను చెట్ల జాతి అంతరించిపోతున్న పరిస్థితుల్లో విద్యార్థులకు వాటిపై అవగాహన కలిగేందుకు మొక్కలు నాటే కార్యక్రమం చేయిస్తున్నామన్నారు. నాటడంతోపాటు ఆ మొక్కలను బ్రతికించే విధంగా విద్యార్థులకు బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిధి సాధన గుప్తా, కేంద్రీయ విద్యాలయ సిబ్బంది కిరణ్ రెడ్డి,రోహిత్ సౌరభ్, సౌజన్య, ఉమా మహేశ్వరి, ప్రజ్వల, ఉజ్వల, దీప్తి, రమాకాంత్ మిశ్రా, హరి శంకర్ సూర్యవంశీ, బజరంగ్, నికిత, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# ఆర్.వి.ఆర్ అండ్ జేసీలో సెమినార్



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్ వి ఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం సెమినార్ జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెం విజిలెన్సు & క్వాలిటీ కంట్రోల్ వింగ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (మిషన్ భగీరథ – తెలంగాణ) టి. శ్రీనివాస్ విచ్చేశారు. భవిష్యత్తులో నీటి కొరత వల్ల సంభవించనున్న పలు ప్రమాదాల నివారణకు, నదీ జలాల నీటి సమర్ధ సద్వినియోగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల తోడ్పాటుకు ఇంజనీరింగ్ విద్యార్థులు తమ నైపుణ్య ప్రతిభను అందించాలని కోరారు. "ఇంజనీరింగ్ ఈక్విటీ : అన్వేయిలింగ్ ది టెక్నలాజికల్ మార్వెల్స్ ఆఫ్ మిషన్ భగీరథ – సస్టైనబుల్ డ్రింకింగ్ వాటర్ మేనేజ్మెంట్" అనే అంశం పై సదస్సు జరిగింది. ముఖ్య అతిథి మాట్లాడుతూ... నదీ జలాల ద్వారా సరఫరా అయ్యే నీటిని వివిధ పద్ధతుల్లో నిల్వ చేసే విధానాన్ని, ప్రతి ఇంటికి త్రాగునీరు, పంట పొలాలకు సాగు నీరు అందించే దశల్లో జరిగే వివిధ పద్ధతులను మరియు తెలంగాణా రాష్ట్రము లో చేపట్టిన మిషన్ భగీరథ ప్రాజెక్ట్ నిర్మాణం, నిర్వహణ లో జరిగే వివిధ ప్రక్రియలను ఆయన విద్యార్థులకు వివరించారు. సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యవస్థ ఏర్పాటుకు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు వినూత్న రీతిలో రూపకల్పన చేయాలని పేర్కొన్నారు. సర్వ ప్రాణికి జలమే జీవనాధారమని, వినూత్న మార్గ అన్వేషణ ద్వారా నీటి కొరత సమస్యలను పరిష్కరించడంలో సివిల్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషించాలని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీ మోహన్, డా.జగదీష్, కె. మద్దినేని పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ శాఖలో కీలక పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ పురస్కారాలు అందుకున్న టి. శ్రీనివాస్ తమ కళాశాల పూర్వ విద్యార్థి కావడం ఆనందదాయకమని, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మంచి అవకాశాలు న్నాయని కళాశాల సెక్రటరీ& కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అతిథిని కళాశాల సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ. శ్రీనివాస్ ప్రసాద్, డాక్టర్ కె. స్వర్ణశ్రీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో కురగల్లు గ్రామంలో రహదారి మరమ్మతు పనులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి మండలం, కురగల్లు గ్రామంలో ప్రధాన రహదారి గుంతల మయమై స్థానికులు, వాహన దారులు, ఇదే రహదారి నుండి రాకపోకలు సాగించే ఇతర గ్రామాల ప్రజలు, ఇదే గ్రామ పరిధిలో ఉన్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ తన సొంత నిధులతో గుంతలు పూడ్చించే పనులను మొదలు పెట్టించారు. నారా లోకేష్ తన సొంత నిధులు వెచ్చించి గుంతలను పూడిపించడం పట్ల స్థానికులు వాహనదారులు ధన్యవాదములు తెలియజేశారు.

## అధికారం పోగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని జగన్ రెడ్డి కొత్త రాగం

### ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు సుభాని

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి అధికారం పోయే వరకు రాష్ట్రంలో జరిగినన్ని అఘాయిత్యాలు, హత్యలు, కబ్జాలు మునుపెన్నడూ జరగలేదని ఆ నాడు కనపడని నేడు జగన్ రెడ్డి కళ్ళకు కనపడడం వాటి మీద స్పందించడం, పరామర్శించడం, ధర్నాలు చేయడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షులు షేక్ సుభాని అన్నారు. సోమవారం బ్రాడిపేటలోని ముస్లిం సేన రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సుభాని మాట్లాడుతూ కర్నూలు జిల్లా గోనెగండ్ల హాజీరాపై జరిగిన అఘాయిత్యం, వైసీపీ పార్టీ నాయకుల ఒత్తిడి వలన నంద్యాల అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యపై, వైసీపీ పార్టీ నాయకుడి కొడుకు కన్నా బాగా చదువుతుందని పలమనేరు మిస్బా బలవంతపు మరణంపై, వైసీపీ నాయకులు కడపలో అక్బర్ భాషా భూమిని కబ్జా చేస్తే అతను ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తే, వైసీపీ నాయకులు వక్ఫ్ బోర్డు భూముల కబ్జా ఇలా 2019 నుండి 24వరకు రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలపై ఎన్నో హత్యలు , దాడులు, కబ్జాలు జరిగితే అప్పటి వైసీపీ ప్రభుత్వం మాట్లాడలేదని విమర్శించారు.

## తడిసిన పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలోని వర్షములకు తడిసిన వరి భూములను సోమవారం దుగ్గిరాల మండల వ్యవసాయ అధికారి పి శిరీష పరిశీలించారు అధిక వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వ్యవసాయ అధికారి శిరీష వివరించారు గత రెండు మూడు రోజులుగా అధిక వర్షాలు కురుస్తున్నాయని వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు వరి మొలక రాని పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటికి పంపించినట్లయితే మొలక రావడానికి అవకాశం ఉందన్నారు. ఎద వరి విత్తిన పది నుంచి 30 రోజుల వయసులో ఉన్నట్లయితే పొలాల్లో నిల్వ నీటిని తీసివేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి ఒక బస్తా డిఏపి 25 కిలోలు యూరియా మరియు 20 కిలోల మ్యూ రేట్ ఆఫ్ పొటాష్ ఎర్లో లను వేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత వెదవరి విత్తిన 15 నుంచి 20 రోజులైనా పొలాల్లో 100 మిల్లీలీటర్ల బిస్పైరి బాక్ సోడియం 10% ఎస్ ఎల్ లేదా ఫార్ములా ట్రైమోన్ ప్లస్ హితా.బి సెల్ఫీరాన్ 30వ శాతం %ఎ స్ర% ముందును ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి ఒక ఎకరా పొలంలో కలుపు నివారణకు పిచికారి చేసుకోవాలి అన్నారు .వర్షాలు తగ్గిన తర్వాత పెదవరి విత్తిన 25 రోజుల నుంచి 30 రోజులు మధ్యలో 8 గ్రాములు మెట్సు సెల్ఫీరాన్ మెథైల్ ప్లస్ క్లోరీమురాన్. అనే కలుపు మందును ఎనిమిది గ్రాముల ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలియజేశారు .వర్షాలు తగ్గిన తర్వాత ఒక గ్రాము కార్బోనిజం మరియు 1.5 గ్రాముల ఎసిపేట్ ను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారితో పాటు కొండూరు గ్రామ ఏ ఈ ఓ గ్రామ ఏ ఏఓ ఇందు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.గంగ రాజు, లక్ష్మీ కుమారి, డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డీఓ పి. శ్రీఖర్, డీఆర్డీఏ , డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, పి.ఉమా దేవి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులను అధికారులు ఫిజికల్ గా పరిశీలించి పరిష్కరించాలన్నారు. నిర్ణీత గడువు లోపు ఫిర్యాదులు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు పరిష్కరిస్తూ చేసిన ఎండార్స్ మెంట్ ను తదుపరి సమావేశంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ మోహన్ రావు, డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , డిసిఓ వీరాచారి, ఎస్.ఈ పంచాయితీ రాజ్ గుర్రం బ్రహ్మయ్య, సిపిఓ శేషశ్రీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూధన్, జిల్లా ఉపాధి అధికారి రఘు, జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, ఎల్ డి యం మహీపాల్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలాల పట్టాల కోసం అర్హులు చూస్తూన్న లబ్ధిదారులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామంలో ఇంటి స్థలాల కోసం నూతన ప్రభుత్వంలో లబ్ధిదారులు. అర్హులు చూస్తూన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి ఇంటి స్థలాల పంపిణీకి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో దుగ్గిరాల మండల గ్రామాలలోని అనర్హులకు ఇళ్ల స్థలాలు కట్టబెట్టారని ఆందోళన చేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా ఆనాటి నుండి ఈనాటి వరకు పేదలకు ఇంటి కల ల సాకారం కాలేదంటూ ఎన్నికలకు ముందు దుగ్గిరాల గ్రామ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్ కు విన్నవించిన విషయం విదితమే. గత వైసిపి ప్రభుత్వంలో ధన ప్రవాహం, పైరవీల హవా కొనసాగించడం వలన మండల రెవెన్యూ అధికారి అర్హుల ను అనహర్హులుగా ను, అనర్హులను అర్హులుగా గుర్తించి పట్టాలు కట్టబెట్టారంటూ గగ్గోలు పెట్టారు. మండలంలోని ప్రతి గ్రామంలో కూడా ఇంటి స్థలాల. విషయంలో న్యాయం జరగలేదంటూ రోడ్డు ఎక్కారు. పలువురు దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన వాటిని పెడచెవిన. పెట్టారంటూ ఆందోళన చేశారు. ఆ సమయంలో శాసనసభ్యులు అండ దండలుతో పైరవీల ప్రోద్బలంతో, నిజమైన అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ముందుకు రాక భూములు , భవనాలు ఉన్నవారికి ఇళ్ల స్థలాలు కట్టబెట్టి అర్హులైన లబ్ధిదారుల ఆగ్రహానికి గురైనారు. లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ సక్రమంగా జరగలేదని అదేవిధంగా ఇంటి స్థలాల విషయంలో లబ్ధిదారులకు సౌకర్యాలు లేని చోట్ల మూ కుమ్మడిగా గ్రామాలకు బహుదూరంగా మూడు నాలుగు గ్రామాల్లోని లబ్ధిదారులకు దుగ్గిరాలలో కేటాయించారని లబ్ధిదారులు. లబోదిబోమన్నారు. మండల కేంద్రంలోని లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు అర్జీలు పెట్టుకోగా గత మూడు పర్యాయాలుగా ఇచ్చిన అర్జీలను పట్టించుకోక అనర్హులను అర్హులుగా. గుర్తించి కట్టబెట్టడం జరిగింది. ఈ నేపథ్యంలోనే నూతన ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు ఈ పర్యాయమైనా దక్కుతాయో లేదోనని ఎదురు చూస్తున్నారుజ

## నిర్దేశిత గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

**గుంటూరు సిటీ ( మేజర్ న్యూస్) :** ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్, ఎస్.ఈ శ్యాం సుందర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో ఇంచార్జి కమిషనర్ పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారం అనంతరం సదరు ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సమస్య పరిష్కారంకు ముందు, తర్వాత ఫోటోలు జత చేయాలన్నారు. సచివాలయ కార్యదర్శులు విభాగాల వారిగా తమ సచివాలయం పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉండాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 42 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 12, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 5, ప్రజారోగ్య విభాగం 17, అకౌంట్స్ విభాగం 1, ఉపా సెల్ 1, ఎన్నికల విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మీ, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, ఉపా సెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డి.సి.పి.లు, ఏసిపిలు, ఈఈలు, ఆర్ఓ లు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

## కళాకారులకు పారితోషకం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** తొలి ఏకాదశి పండగ సందర్భంగా కొత్తపేట లో నిర్వహించిన సాంఘిక నాటకంకి వినుకొండ పట్టణానికి చెందిన యార్లగడ్డ బుజ్జి, మిత్ర బృందం తో కలిసి పేద కళాకారులకు సోమవారం 15వేల రూపాయలు పారితోషకం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ కలలు సమిసిపోతున్న ఈ సమయంలో మల్ల పాత రోజులు గుర్తు చేసేలాగా నాటకాలు వేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కలలను ప్రోత్సహించడం కోసం మేము ఈ సహాయం చేశామని ఆయన తెలియజేశారు.కళాకారులు మాట్లాడుతూ బుజ్జికి,బుజ్జి మిత్ర బృందానికి కళాకారుల తరుపున నమస్సుమాంజలులు తెలియజేసుకుంటున్నాం అన్నారు.కళాకారులు అందరం ఆయనకి ప్రత్యేకంగా కళాభివందనాలు తెలియజేస్తున్నామని,మంచి మనసుతో మమ్మల్ని ప్రోత్సహించి మమ్మల్ని ముందుకు నడిపించిన మా మిత్రుడు బుజ్జి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా డాన్స్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ సాల్మన్ రాజు,ఎక్స్ప్రెస్ ప్రెసిడెంట్ పి ఐ కుమార్,బుజ్జి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్‌డేట్‌కు అవకాశం

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం ఆధార్ అప్డేట్ చేసుకొనుటకు ప్రభుత్వం ఒక అవకాశం ఇచ్చిందని కమిషనర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఆధార్ లేని వారు ఆధార్ కొరకు క్రొత్తగా నమోదు చేసుకొనుటకు గాను ది.23-07-2024 నుండి 27-07-2024 వరకు వినుకొండ పురపాలక సంఘ పరిదిలో ని పురపాలక సంఘ కార్యాలయము లోగల లాయర్ స్ట్రీట్ సచివాలయం 1, హనుమాన్ నగర్ లో గల హనుమాన్ నగర్ - 2 సచివాలయంలో ప్రత్యేక ఆధార్ ఎనరోల్ క్యాంప్ లు ఏర్పాటు చేయడమైనది, కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును ఉపయోగించు కొనవలసింది గా ఆయన తెలియ జేశారు.

## అసెంబ్లీ సమావేశాలకు హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు. నియోజక వర్గంలో సమస్యల పరిష్కారం తన ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు.దశాబ్ద కాలంగా నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.ప్రతి సమస్య పై అసెంబ్లీ వేదికగా గళం విప్పుతానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.

## సింగర్ చెరువుకు చేరుకున్న సాగర్ జలాలు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** సింగర్ చెరువు సోమవారం సాగర్ జలాలు చేరుకున్నాయి. తొలి ఏకాదశి పర్యవేక్షణకు వచ్చిన కలెక్టర్కు జీవి ఆంజనేయులు సింగర చెరువును చూపించి వినుకొండ కి త్రాగునీటి నీటి అవసరాల గురించి తెలియజేయగా వెంటనే నీటి విడుదలకు కలెక్టర్ ఆదేశాలు ఇవ్వటం తో సాగర్ కుడి కాలువకు నీరు విడుదల చేశారు. దీంతో సోమవారం సింగర్ చెరువుకు నీరు వచ్చి చేరింది.ఎన్నో రోజులుగా చెరువులో నీరు లేక అట్టడిగి వున్న చెరువునీరు చేరటం తో అధికారులు వినుకొండకి నీటిని విడుదల చేశారు.చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందువలన రెండు రోజులకు ఒకసారి నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలియజేశారు.

# హత్యపై జగన్ డ్రామాలు ఆడుతున్నాడు : ఎమ్మెల్యే జీవి



**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండలోజరిగిన రషీద్ హత్య నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష చేసిన పట్టించుకునే వారే లేరని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.అసెంబ్లీ సమావేశాలు హాజరైన ఆయన సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు.సొంత బాబాయి హత్య కేసులో జగన్ ఎలాంటి డ్రామాలు ఆడారో రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు.ఇద్దరు రౌడీషీటర్లు కొట్టుకొని హత్య జరిగితే దానిపై జగన్ డ్రామాలు చేస్తున్నాడని విమర్శించారు.ప్రజలు బుద్ధి చెప్పిన జగన్ కి ఇంకా బుద్ధి రాలేదని అన్నారు.రాష్ట్రపతి పాలన విధించాలి ఢిల్లీలో ధర్నా చేస్తా అంటున్నాడని ఏమైందని రాష్ట్రపతి పాలన విధించాలి జగన్ అన్నారు.అధికారం లేకుండా జగన్ బ్రతకలేకపోతున్నాడని, నిద్ర పట్టడం లేదు అని ఎద్దేవా చేశారు.అధికారంలో ఉన్నప్పుడు జనం పట్టనట్లు పబ్జి గేమ్ ఆడుతూ కూర్చున్నాడని, గతంలో జగన్ ప్యాలెస్ కి పక్కనే కూతవీడు దూరంలో ఒక ఆడబిడ్డలకి మానభంగం చేసి చంపేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న నీవు చూడడానికి కూడా ఎందుకు వెళ్లలేకపోయావో చెప్పాలన్నారు.అబ్దుల్ సలాం కుటుంబం కుటుంబం ఆత్మహత్య చేసుకున్నప్పుడు ఎందుకు వెళ్లలేదు జగన్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎన్నో హత్యలు,ఎన్నో దాడులు, ఎన్నో మానభంగాలు మీ నాయకులు చేపిస్తే ఒక్కరినైనా పరామర్శించడానికి వెళ్ళావా, ఒక్క కార్యకర్త కైనా ఇది తప్పు అని ఎప్పుడైనా చెప్పావా అన్నారు.ఇది ఏమీ అని ప్రశ్నించిన వారిపైనే తప్పుడు కేసులు బనాయించి హింసించిన దాఖలాలు మీవి కాదా, ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ప్రాణాలు పట్టని పెట్టుకున్న టువంటి జగన్మోహన్ రెడ్డి ఈరోజు కాకమ్మ కబుర్లు చెప్పడానికి సిగ్గుందా అన్నారు.ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యల మీద మాట్లాడకుండా ఢిల్లీ పోతా అంటున్నాడని,ఢిల్లీ పోయి ఈన చేసేది ఏంటి అన్నారు. ఇద్దరు రౌడీ షీటర్లు పాత కక్షలతో చంపుకున్న దానికి ఈయన రాష్ట్రపతి పాలన విధించాలంటాడా, ఢిల్లీ వెళ్లి దీక్షలో కూర్చుంటా ఉంటాడా ఇదంతా విడ్డూరంగా ఉందన్నారు. గతంలోమమ్మల్ని గెలిపించండిమేము ప్రత్యేక హోదా తెస్తామని అధికారంలోకి వచ్చిన నీవు 23 మంది ఎంపీలను గెలిపిస్తే ఆరోజు ఎందుకు నువ్వు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్క రోజైనా, ఒక్క గంటైనా ఢిల్లీలో ధర్నా చేయలేదు తెలియ జేయాలన్నారు. ఇది కేవలం కుళ్ళు కుతంత్రాలతో ప్రభుత్వంపై బురద జల్లుటానికి ఇవన్నీ చేస్తున్నారు అన్నారు.నీ పాలనలో ఏ రోజైనా హంతకుల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.మా ప్రభుత్వంలో హత్య జరిగిన గంటలోపే హంతకున్ని అరెస్టు చేసి చర్యలుతీసుకోవటం జరిగిందన్నారు.ఇకనైనా ప్రభుత్వ బురదజల్లే కార్యక్రమాలు ఆపాలన్నారు.

# బొర్రా ఆదేశాల మేరకు భీమా చెక్కు అందజేత



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** జనసేన ప్రమాద బీమా చెక్కును సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆదేశాల మేరకు అద్దేపల్లి శివ కోటేశ్వరరావుకు అందజేసిన సత్తెనపల్లి మండల అధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వరరావు. వివరాల ప్రకారం సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామానికి చెందిన అద్దేపల్లి శివ కోటేశ్వరరావుకి కొన్ని నెలల క్రితం ప్రమాదానికి గురి అయ్యారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొంది ఉండటం వలన 14 వేల చెక్కును జనసేన పార్టీ కార్యాలయం నుండి సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావుకు అందజేయడం జరిగినది.సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం జులై 18 నుండి 28 వరకు జరుగుతున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళలు ఈ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధూళిపాళ్ల గ్రామ అధ్యక్షుడు కామినేని నర్సయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల కమిటీ మెంబర్ మట్టం సురేష్, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ రఫీ, క్రియాశీలక వాలంటీర్ జలసూత్రం మణికంఠ, మట్టం శ్రీనివాసరావు గారు, మండల ప్రధాన కార్యదర్శి అద్దేపల్లి రామారావు, మండల ఎస్టీ నాయకుడు ఈశ్వరయ్య, మండల ఎస్సీ నాయకుడు చిలక వీరయ్య, జనసేన పార్టీ నాయకులు లింగిశెట్టి సూరిబాబు, బోడపాటి హరిబాబు, మట్టం అశోకు, లింగిశెట్టిబుల్లబ్బాయి, బోడపాటి అనిల్ కుమార్, తోట వెంకటేశ్వర్లు, జలసూత్ర సుబ్బారావు, మట్టం కిట్టమ్మ, వివిధ వాదాల్లో ఉన్న జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతాం

## దొడ్లేరు గోల్డ్ లోన్ బాధిత రైతుల సంఘం



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** గత సంవత్సరం దొడ్లేరు సి జి జి బి బ్యాంకు నందు అప్రైజర్ నాగార్జున దొంగిలించడం వలన నష్టపోయిన బాధిత రైతులందరికీ తిరిగి నష్టపరిహారాన్ని ఇచ్చే వరకు పోరాడుతామని దొడ్లేరు గోల్డ్ లోన్ బాదిత రైతుల కమిటీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా క్రోసూరులోని లో ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన దొడ్లేరు గోల్డ్ బాదిత రైతుల కమిటీ సమావేశంలో కమిటీ బాధ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ బ్యాంకు నందు గోల్డ్ లోను పరిష్కారం కావలసిన రైతులందరు గత సంవత్సర కాలం నుండి బ్యాంకు చుట్టూ తిరుగుతూనే ఉన్నారని , కొంతమంది రైతుల సమస్య పరిష్కారమైనప్పటికీ , మిగిలిపోయిన రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత రెండు నెలల నుండి మరి కొంతమంది ఖాతాదారుల సమస్య పరిష్కారానికి లిస్టు తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తున్నామని, పై స్థాయిలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యమవు తుందని అన్నారు. ఎప్పటికీ పరిష్కారం అవుతుంది అనే విషయంలో దొడ్లేరు బ్యాంకు మేనేజర్ స్పష్టత ఇవ్వకపోవడంతో బ్యాంకు ముందు ఆందోళనకు సిద్ధమవ్వాలని కమిటీ పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయమై స్థానిక క్రోసూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఈరోజు కమిటీ సభ్యులతో మాట్లాడుతూ, ఒక వారం రోజుల్లో మీ సమస్యపై ఎంక్వయిరీ చేసి, సమస్య పరిష్కరిస్తారని, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని, ఆందోళన విరమించాలని కోరారు. ఈ నేపధ్యంలో దొడ్లేరు గోల్డ్ లోన్ బాదిత రైతుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఒక వారం రోజులలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పిన అధికారుల సూచన మేరకు ఆందోళన విరమిస్తున్నామని, వారం రోజుల్లో సమస్య పరిష్కారం కాకుంటే రైతులందరినీ ఐక్యం చేసి ఈ ఆందోళనను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్లేరు గోల్డ్ లోన్ బాదిత రైతుల సంఘం కమిటీ సభ్యులు మర్రి రామకృష్ణారెడ్డి, రవుఫ్, పడాల లక్ష్మీనారాయణ, పెద్దిరెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వాహనాలు నడుపరాదు

## ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** అతివేగం ప్రమాదకరమని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానం యొక్క ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార అధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు సూచనల మేరకు మోటారు వాహనాల చట్టం గురించి అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామం ఎన్టీఆర్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క మోటారు వాహన దారులు రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని,లేకపోతే ప్రమాదాల బారిన పడటమే కాక ఒక్కోసారి ప్రాణాలు కూడ పోతున్నాయని హెచ్చరించారు. యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో తలకు ఎక్కువగా గాయం కావడం వల్ల చనిపోతున్నారని అందువల్ల ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించకపోవడం అది చట్టపరంగా నేరం అని తెలియజేశారు. జులై 1 నుండి దేశంలో క్రొత్త చట్టాలు అమలులోకి వచ్చాయని, అంతే కాకుండా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,అలా ఇస్తే వాహన యజమానులకు, తలిదండ్రులు కూడా శిక్షలు పడే విధంగా నూతన చట్టాలు ఉన్నాయన్నారు.ప్రతి ఒక్క వాహన దారులు విధిగా వారి వాహనము నకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా పొందాలి. సకాలంలో వాహనానికి ఇన్స్యూరెన్స్ చెల్లించాలని ఇంకా పలు అంశాలపై అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలంటీర్ కోటా బాబురావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో 20 నుండి 30 ఏళ్ల లోపు యువత ఎక్కవ చనిపోవడం జరుగుతుందని,అతి వేగం అత్యంత ప్రమాద కరమని,మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని,ప్రాణం ఎంతో విలువైనదని,హెల్మెట్ రక్షణ కవచం అని,రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం మూలంగా జరుగుతునాయని, నిదానమే ప్రదాన మని, రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెల్మెట్ వల్ల ఉపయోగం మండల న్యాయ సేవ సాధికార సంస్థ వల్ల ప్రజలు కలిగే ఉపయోగాలు గురించి వివరిం చారు. హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపరాదని, లైసెన్సు లేకుండా వాహనాలు నడుపరాదని, వాహనాలకు ఇన్స్యూ రెన్సు అవసరమని, ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, పారా లీగల్ వాలంటీర్ కోట బాబురావు, హెడ్ కానిస్టేబుల్ దుర్గా రావు, కానిస్టేబుల్స్ శ్రీకాంత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ1ని సన్మానించిన నెల్లూరి రామకోటయ్య



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మండల నూతన మొదటి ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన కాంతారావును స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సోమవారం కేసానుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , కేసానుపల్లి గ్రామంలోని జిల్లా ఉన్నత పాఠశాల నందు విద్యార్థుల భవిష్యత్తు నిమిత్తమై అత్యవసరమైన రెండు స్కూల్ అసిస్టెంట్ పోస్టులైన తెలుగు , హిందీలకు, అదేవిధంగా రెండు ఎస్ జి టీలు కావాలని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అనుమతి తో జిల్లా డీఈఓ కు వినతి పత్రాన్ని అందించామని , తక్షణమే మా గ్రామానికి ఉపాధ్యాయులను భర్తీ చేయవలసిందిగా ఆయన కోరారు. అనంతరం మొదటి ఎంఈఓ కాంతారావు కచ్చితంగా చేస్తామని ,పాఠశాల అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు .ఈ కార్యక్రమంలో రెండవ ఎంఈఓ పినాకపాణి , గ్రామ సర్పంచ్ శ్రీపతి ప్రసాదు , గడిపూడి సాంబశివరావు , కోట సాయి కుమార్ , ఉపాధ్యాయులు చెట్టి పోగు రాము ,ఈ . రామకోటయ్య , బి . కిషోర్ , తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ వ్యాపారులకు న్యాయం చేయాలి

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ను, కూరగాయలు అమ్ముకుంటున్న పేదల పైన కమిషనర్ గారు జులుంప్రదించటాన్ని సిపిఐ గా తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంప్లెక్స్ ఆక్రమించుకున్న పెద్దల జోలికి పోకుండా చిరు వ్యాపారాలు పైన దాష్టికాన్ని ప్రదర్శించడం హేయమైన చర్య సొంతంగా కొట్లు కట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా పెద్దపెద్ద వాళ్లని ఏమనకుండా చిన్నచిన్న వ్యాపారస్తులను చర్యలు తీసుకోవడం ఏమాత్రం భావ్యం కాదు అని, కాంప్లెక్స్ మొత్తం ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకుంటున్న పట్టించుకునే నాథుడే లేడనీ, దీక్షికు కూర్చున్న చింత శ్రీనివాసరావు కు మద్దతు తెలియజేసిన సిపిఐ నాయకులు అన్నారు. డాక్టర్ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు న్యాయం చేయాలని వారు కోరారు. మూడవరోజు దీక్షకు మద్దతు తెలిపారు సిపిఐ ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ హఠాత్తుగా కొట్టులు పడగొట్టారు, అని వీధి విక్రయదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఐ టి యు సి అనుబంధం నాయకులు తెడ్డు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా బ్రహ్మానంద రెడ్డి కాంప్లెక్స్ ను ఆక్రమించుకున్నటువంటి ఆక్రమ దారుల పైన చర్యలు తీసుకోవాలని నిరుపేదలైన కూరగాయలు అమ్ముకొని జీవిస్తున్న చిన్న చిరు వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేయటం ఏ మాత్రం భావ్యం కాదని ఆయన అన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని లేని పక్షాన సిపిఐ ఏఐటీయూసీ పక్ష ధర్నా నిర్వహిస్తామని వారి హెచ్చరించారు. కలెక్టర్ ,హైకోర్టు వారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్కే చిన్న జాను సైదా బాధితులు రామిశెట్టి శంకరు అనిల్ చింత శ్రీనివాసరావు సుబ్బారావు సాంబయ్య శివ కోటేశ్వరరావు సుబ్బయ్య అన్నమయ్య జేవియర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన - సయ్యద్ జిలానీ , రాయపాటి శ్రీనివాస్



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జన సేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,నరసరావుపేట నియోజకవర్గం జన సేన పార్టీ ఇంచార్జి సయ్యద్ జిలానీ, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్ లు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఐఏఎస్ , జిల్లా మెజిస్ట్రేట్ ను మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలవతో సత్కరించారు. అనంతరం సయ్యద్ జిలాని మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అనేక ప్రజా సమస్యలపై గతంలో జనసేన పార్టీ తరఫున అనేక పోరాటాలు చేసి గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పి.అరుణ్ బాబు ఐఏఎస్ నూతన కలెక్టర్గా పల్నాడు జిల్లా కు రావడం జరిగిందని మరల ప్రజా సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపాటి శ్రీనివాస్ తో పాటు జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ ఆద్రుఫ్, పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి రాపర్ల జగ్గరావు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇన్చార్జి సభ్యులు యస్.కె.జిలానీ మాలిక్, మిరియాల సోమ శంకర్, రామారావు, సైదా, బాషా, మస్తాన్ వలి, శ్రీనివాసరావు, కొండలరావు, హనుమంతరావు, షేక్ కాజా, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న “శ్రీ సమన్విత” కూచిపూడి నృత్యం



**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి జరిగిన శ్రీవారి ముత్యాల పందిరి ఉత్సవం సందర్భంగా శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళా వేదికపై సాంస్కృతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేదికపై మంగళగిరి శివాలయం ప్రధాన అర్చకులు టీ మహేష్ కుమార్ శర్మ కుమార్తె, ఆలయంలో గత కొన్ని దశాబ్దాలుగా స్వామి వారికి సేవలు అందిస్తున్న అర్చక పర్యవేక్షణ పురోహితులు శ్యామ సుందర శాస్త్రి మనవరాలు అయిన శ్రీ సమన్విత కూచిపూడి నృత్యం పలువురు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవ సేవ కైంకర్యపరులు ఉపేంద్ర వర్మ శ్రీ సమన్వితను అభినందించి, మెమొంటోను బహుకరించారు.

# మండలంలో బెల్టు షాపుల జోరు

**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలో బెల్టు షాపులకు బ్రేకులు పడటం లేదు. ప్రధాన రహదారుల పక్కన గ్రామాల్లోని వీధి వీధికి ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు షాపులు కొనసాగుతున్నాయి. పాన్ షాప్ లు బెల్టులకు కేంద్రంగా మారాయి. అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో విచ్చలవిడిగా బెల్డులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మద్యం షాపుల, బార్ అండ్ రెస్టారెంట్ ఉద్యోగులే బెల్టులకు మద్యం సరఫరా చేస్తున్న ఆరోపణలు లేకపోలేదు. డోర్ డెలివరీ అయితే క్వార్టర్ బాటిల్ పై రూ 20 లు నేరుగా షాపుల వద్ద అయితే రూ 10లు అదనంగా తీసుకొని బెల్టు నిర్వాహకులకు మద్యం సరఫరా చేస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. మద్యంపై కొత్త పాలసీని తీసుకొచ్చిన వైసీపీ ప్రభుత్వం లో అడ్డు అదుపు లేకుండా బెల్టు వ్యాపారం కొనసాగింది. మద్యం షాపుల్లో పనిచేసే ఉద్యోగులంతా ఆ పార్టీ వారే కావడంతో అధికారులు కూడా పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదు.దీంతో వాళ్ళిచ్చిన మద్యం ని మందుబాబులు తప్పక తీసుకునే పరిస్థితి ఉండేది. స్టాకు సిద్ధంగా ఉన్న సరే కొన్ని బ్రాండ్లను బెల్టులకు మినహాయించి ఏవేవో బ్రాండ్లను మాత్రమే ఇచ్చేవారు. నచ్చిన బ్రాండ్ ను అడిగినవారుకి ఏమీ లేవు ఉన్న బ్రాండ్లు తీసుకొని పోండి అనేవారు. చేసేది ఏమీ లేక వాళ్ళుచ్చే మద్యాన్ని మందుబాబులు తీసుకొని వెళ్లే పరిస్థితి, అయితే గత వైసిపి ప్రభుత్వం పోయి ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అయినప్పటికీ మద్యం షాపుల ఉద్యోగుల అక్రమ సంపాదనకు ఏమాత్రం తెరపడలేదు. ఇంకా గత ధోరణిలోనే బెల్టులకు మద్యం సరఫరా చేస్తు ఉన్నారు. ఇ%శీ%త విచ్చల విడిగా బెల్టు షాపులు కొనసాగుతున్న అధికారులెవరూ పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి.ఇకనైనా కూటమి పాలకులు దృష్టి సాధించి మద్యం షాపుల ఉద్యోగుల అక్రమ దందాకు అడ్డుకట్ట వేసి బెల్టు షాపులను నియంత్రించాలని మందుబాబులు కోరుతున్నారు.

## ఎస్వీ చారిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బొల్లాపల్లిలో ఎస్విఆర్ చారిటీ మొబైల్ క్యాంటీన్ ద్వారా మొదలుపెట్టిన అన్నదాన కార్యక్రమం ఎంతో మంది ప్రజల మనలను పొందుతుంది. గత 148రోజులుగా నిర్విరామంగా ఈ చారిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంది. సోమవారం తెనాలికి చెందిన నేరెళ్ల ఆర్య పుట్టినరోజు సందర్భంగా 148 రోజు వారి తల్లిదండ్రులు నేరెళ్ల రవితేజ, యామిని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు స్థాపించి ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లి గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాటిలో భాగంగా మండల కార్యాలయం వద్ద ప్రారంభించినా నిత్య అన్నదాన కార్యక్రమం నేటికీ 148వ రోజుకి చేరింది. ఈసందర్భంగా చారిటీ వ్యవస్థాపకులు పోక వెంకట్రావు మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, పార్టీలక తీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు, శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు అన్నాడు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఈ అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా జరుగుతూనే ఉంటుందన్నారు. ఇది కాక అదనంగా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చి విద్యాదానం, రక్తదానం కార్యక్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్స్ పంపిణీ



**కారంపూడి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మధ్యాహ్న భోజనమునకు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో 200 మంది పిల్లలకు భోజనం ప్లేట్స్ దాతల సహాయంతో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టి రవికుమార్, హెచ్ఎం ఎం విజయ లలిత సమక్షంలో పిల్లలందరికీ ప్లేట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు: శెట్టి. హనుమంతరావు, భవిరిశెట్టి. రామారావు, గుండా ఉమామహేశ్వరరావు, కజ్జం ఆంజనేయులు, గణితి అమరయ్య, ముచ్చర్ల రామ కోటేశ్వరరావు, కరాలపాటి. ఆదినారాయణ, చిట్టిప్రోలు నరసింహారావు సహకరించడం జరిగినది ఈ కార్యక్రమంలో పావులూరి కోటేశ్వరరావు ఒప్పిచర్ల గ్రామ టిడిపి అధ్యక్షులు ఆముదాలపల్లి కృష్ణ మరియు హైస్కూల్ ఉపాధ్యాయులు ఒపిచర్ల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సమీక్ష సమావేశం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు, సీజనల్ వ్యాధులు, శానిటేషన్, ఓడిఎఫ్ ప్లస్ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల రిసార్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య పాల్గొన్నారు.





# ఈ మార్గంలో రాకపోకలు ఎలా చేయాలి

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** చిత్తడి చిత్తడిగా ఉన్న ఈ రోడ్లపై ఎలా రాకపోకలు చేయాలని మండలంలోని పెరికపాడు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామంలోని పలు అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. సదరు రోడ్లపై వెళ్లే పలువురు గ్రామస్తులు జారిపడి చిన్నపాటి ప్రమాదాలకు గురయ్యారు. అంటువ్యాధులు ప్రబలక ముందే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# గ్రామాలలో నూరు శాతం మరుగుదొడ్లు ఉండాలి

**కారంపూడి మేజర్ న్యూస్:** ఈరోజు కారంపూడి మండలం లోని చింతపల్లి చిన్నగార్లపాడు గ్రామాలలో స్వచ్ఛభారత్ మిషన్ జలజీవన్ మిషన్ల మీద ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క గ్రామ సభలలో ఈవో పి ఆర్ అండ్ ఆర్డి సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 100% మరుగుదొడ్లు ఉండాలని అదేవిధంగా చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసి షెడ్లలో వర్మీ కంపోస్టు తయారు చేయాలని అదేవిధంగా గ్రామాలలో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయి ద్వారా త్రాగునీరు అందించే పథకం ద్వారా చినకార్లపాడులో ఎస్సీ బీసీ



కాలనీలలో ఈ యొక్క పనులు చేయడం జరిగిందని చింతపల్లి గ్రామంలో కూడా త్వరలో జల్జీవన్ మెషిన్ కింద పనులు చేపడతారని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న రిక్షాల ద్వారా వ్యర్ధాలను సేకరించి షెడ్లు ఉపయోగించాలని తెలియజేశారు అంతేకాకుండా గ్రామపంచాయతీలో ఉన్న వాకింగ్ మిషన్లో మరియు షెడ్లను పరిశీలించటం జరిగింది ఇంకా ప్రస్తుతం వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీరు త్రాగాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనినూచించారు. చింతపల్లి లో జరిగిన గ్రామ సభకు సర్పంచ్ శ్రీమతి ఉన్నం రామాంజమ్మ అధ్యక్షత వహించగా గ్రామ పెద్దలు మల్లికార్జున రావు, పంచాయతీ కార్యదర్శి ఎస్వీ రామరాజు స్వచ్ఛభారత్ ఎం సి ఓ కే.సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రామాంజి నాయక్ సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఉందా నీకు : కొమ్మాలపాటి

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు ఉందా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తుల్లో ఎవరైనా ఉన్నారంటే మొట్టమొదటి వరుసలో జగన్మోహన్ రెడ్డి ఉంటారని అన్నారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో నీ బూతుల మంత్రులతో గౌరవ సభను కౌరవసభగా మార్చి, సభ్య సమాజం తలదించుకునే లాగా అసెంబ్లీని మార్చిన నువ్వు రాజ్యాంగం, విలువలు గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. సభా సాంప్రదాయాలు తెలియని నువ్వు, సభలో ఎలా ప్రవర్తించాలో ముందు అది నేర్చుకుని తరువాత ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బాగుంటుంది అన్నారు. నిన్నటి వరకు పోలీసు వ్యవస్థను నీ చెప్పు చేతుల్లో పెట్టుకొని, ఆనాటి ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై ఇష్టానుసారం కేసులు పెట్టి జైలుకు పంపించిన నువ్వు ఈరోజు అదే పోలీసులకి నీతులు చెప్పడం చూస్తుంటే చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒక ఐఏఎస్ అధికారిని మోకాలు పై కూర్చోబెట్టిన నువ్వు ఈరోజు పోలీసులకు మూడు సింహాల గురించి చెప్తుంటే సభ్య సమాజం సిగ్గుతో తలదించుకుంటున్నారు. అసెంబ్లీని బాయ్ కట్ చేయడానికి ఏదో ఒక కారణం కావాలి కాబట్టి వినుకొండ విషయాన్ని తెరపై తీసుకొచ్చి ఢిల్లీలో ధర్నా చేస్తానంటున్నావు, చంద్రయ్య పీక కోసిన రోజు, డాక్టర్ సుధాకర్ ని పిచ్చివాడిగా ముద్ర వేసి నడిరోడ్డుపై బట్టలిప్పిన రోజు, సుబ్రహ్మణ్యం అనే డ్రైవర్ని శవాన్ని మీ ఎమ్మెల్సీ డోర్ డెలివరీ చేసిన రోజు, అమర్నాథ్ గౌడ్ అనే పిల్లవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టిన రోజు ప్రజాస్వామ్య విలువలు ఏమయ్యాయి జగన్ మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మీ దగ్గర నేర్చుకోవాల్సిన కర్మ ఈ రాష్ట్ర ప్రజలకు పట్టలేదని, ప్రజాస్వామ్యం గురించి నువ్వు ఎంత తక్కువ మాట్లాడితే నీకే అంత మంచిదని హితవు పలికారు.

## వైసీపీ ఐదేళ్ల పాలనలో అధ్వాన్నంగా రోడ్లు

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ బాలాజి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రగతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే రోడ్డు వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, రాష్ట్ర రోడ్ల దుస్థితిపై ప్రజలు, విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నా నాటి ప్రభుత్వం పట్టించుకున్న పాపన పోలేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ బాలాజి ఆరోపించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ రోడ్లపై అడుగుకొక గుంత ఆపైన భారీ గొయ్యిలు, గోతుల మధ్య రహదారి ఎక్కడ ఉందో వెతుక్కుని వాహనాలు నడపాల్సి వచ్చిందని వెల్లడించారు. గ్రామీణ రహదారులను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో వాటిలో గుంతలు పూడ్చడానికే ప్రస్తుతం రూ.1,121.85 కోట్లు అవసరమవుతాయని ఇంజినీర్లు అంచనాలు వేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రోడ్లను మరమత్తులు చేయాలని మొదటిసారిగా ఉద్యమ రూపంలో పోరాటం చేసింది జనసేన పార్టీయే అని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రంలో మరమత్తులకు గురైన ప్రతి రోడ్డు వద్ద ఆందోళనలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. శుభపరిణామన్నారు.

# కార్యకలాపాలను శ్రీకారం చుట్టబోతున్న ఎన్ కేర్ ఓటి సొల్యూషన్స్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గత పది సంవత్సరాలుగా వివిధ హాస్పిటల్స్ మెడికల్ కాలేజీలకు ఆపరేషన్ థియేటర్స్ హాస్పిటల్స్ కి సంబంధించిన తన సర్వీసులను అందిస్తుంది అయితే ఈ సంస్థ హైదరాబాద్ నుండి తన కార్యకలాపాలను కొనసాగిస్తుంది ఇటీవల టిడిపి ప్రభుత్వం . చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే చాలా కంపెనీలు తమ సేవలను అమరావతిలో కూడా ఒక కార్యాలయాన్ని స్థాపించాలని చూస్తున్నాయి ఇటువంటి కంపెనీలు రావడం వలన ప్రభుత్వానికి పన్నుల రూపంలో సహకారం ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో 4వేలకు పైగా ఆపరేషన్ థియేటర్లు చేసిన అనుభవం ఈ సంస్థకి ఉంది అని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నం రాజేష్ తెలిపారు అదేవిధంగా నూతనంగా హాస్పిటల్ ఇంటీరియర్స్ టర్న్ కి పద్ధతి లో ప్రాజెక్ట్స్ చేస్తున్నామని ఆయన తెలిపారు తమకు చాలామంది డాక్టర్స్




తోడ్పాటు అందిస్తున్నారని అలాగే మేము కూడా గవర్నమెంట్ ఎన్ ఏ బి హెచ్ స్టాండర్డ్స్ ప్రకారం ప్రతి ఒక్క హాస్పిటల్స్ ని పూర్తి చేస్తామని తెలియజేశారు

# ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేది – "మీకోసం కార్యక్రమం" నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా విని సంబంధిత శాఖల అధికారులను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని తమ సమస్యలు విన్నవించుకునేందుకు వస్తుంటారని, వారి పట్ల తగినంత శ్రద్ధ వహించి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. యోగా వలన ఎన్నో ప్రయోజనాలు – ఉద్యోగులకు యోగ ఆరోగ్యమే మహాభాగ్యమని అంటూ జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్క ఉద్యోగి ఉచిత యోగ తరగతులలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు గురవుతుంటామని వాటన్నిటిని అధిగమించడానికి, ఆరోగ్యం బాగుండాలన్న యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. 23వ తేదీ మంగళవారం నుండి ప్రతిరోజు ఉదయం 6 నుంచి 7 గంటల వరకు మచిలీపట్నం లోని జడ్పీ కన్వెన్షన్ హాలులో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ తరగతుల్లో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి ఐ సి డి ఎస్ పి డి సువర్ణ, పార్వతి హెచ్ ఓ డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతగోవిందం, సి కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డ్రామా పీడీ యువసేన జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్ సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గెజిట్లో లేని వ్యాపారస్తులను తొలగించాలి

**పెడన, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్దగల గెజిట్లో లేనటువంటి కొన్ని అక్రమ వ్యాపారస్తులను వెంటనే తమ షాపుల ముందు నుండి కాళీ చేయించాలని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణదారులు కమిషనర్కు వినతి పత్రం ఇచ్చి కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో షాపు లీజు దారుల కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద తమ దుకాణాల ముందు కొంతమంది గేజిట్లో లేని వ్యాపారాలు చేస్తూ తమ వ్యాపారలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని దీంతో తమ వ్యాపారాలు పూర్తిగా పడిపోయి మున్సిపల్ కార్యాలయానికి లీజులు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుకాణాలు వేలంపాట జరిపినప్పుడు గేజిట్లో ఉన్న దుకాణాలకు మాత్రమే అనుమతి ఉందని చెబుతూ నేడు గెజిట్ కు వ్యతిరేకంగా కొన్ని వ్యాపారాలు వెలిశాయని, వాటిని వెంటనే తొలగించాలని కమిషనర్ను కోరామన్నారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే తమ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు. ఈ కార్యక్రమంలో షాపుల లీజు దారులు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు నమ్మకం కలిగించాలి : జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వ కంగా వ్యవహరిస్తూ వారి సమస్యను విని సానుకూలంగా స్పందించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" మీకోసం కార్యక్రమం నిర్వహించారు. తమ సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యను గుర్చి తెలుసుకొని మీ సమస్యకు చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందిస్తామన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జి వెంకటేశ్వరరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి నాగరాజు ఫిర్యాదుల స్వీకరించారు.

## 15 సం.ల తర్వాత ఆడబిడ్డకు ప్రసవం



**నందిగామ, జూలై 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులో గల శ్రీ శ్రీ వైష్ణవి హాస్పిటల్ దంపతుకు ఆనందాన్ని కలిగించింది. సోమవరం గ్రామానికి చెందిన రజిత అనే మహిళ వివాహమై 15 సంవత్సరాలు పూర్తయినది. 15 సంవత్సరాలలో సంతానం కోసం చాలా హాస్పిటల్స్‌కి తిరిగి ఎటువంటి ప్రయోజనం లేక తెలిసిన వాళ్ళ ద్వారా నందిగామ లోని శ్రీ శ్రీ వైష్ణవి హాస్పటల్‌లో డాక్టర్ కె. మానసని సంప్రదించారు. డాక్టర్ అన్ని పరీక్షలు నిర్వహించి మందుల ద్వారా మూడు నెలల్లో రజిత కన్సీవ్ అవటం జరిగింది. సోమవారం నాడు హాస్పటల్‌లో శస్త్ర చికిత్స ద్వారా రజిత ఆడపిల్లను జన్మనిచ్చింది. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ఎన్నోచోట్ల ప్రయత్నాలు చేసి చివరి ప్రయత్నం గా డాక్టర్ మానస ని సంప్రదించడం జరిగింది. ఈరోజు చాలా ఆనందంగా ఉందని అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపిన బండి రామకృష్ణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జనసేన పార్టీ శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన పిడుగు హరిప్రసాద్ ను కలిసి అభినందనలు తెలిపిన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ. అనంతరం ఇరువురు నాయకులు రాష్ట్ర రాజకీయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, యూత్ అధ్యక్షులు కూనపురెడ్డి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జిలు కర్రిమహేశ్, త్రిపురారితరుణ్, కొండామేస్త్రీ, మహమ్మద్ భాషి, బండి కరుణాకర్, పాల సురేశ్, మోకారవి, కొక్కు లక్ష్మణ్, కోటినాగులు, షేక్ నాగుర్ హుస్సేన్, దర్మతేజ, హరిసాయి, గణేష్, కుమారి, సాయి, మండెల్లి మైకేల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జగన్ జన్మదిన వేడుకలు

**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికంతో విద్యకు దూరం కాకూడదు



**గన్నవరం, జూలై 22, మేజర్ న్యూస్ :** విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజి (ఎపిఆర్ జెసి) ప్రిన్సిపాల్ మున్నంగి ఇమ్మానియేల్ అన్నారు. ఉంగుటూరు జడ్పి హైస్కూల్లో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఎస్సీ, ఎస్టీ,బి.సి (సి) కేటగిరీలలో అత్యధిక మార్కులు సాధించిన బాలికకు మండలంలోని ఎలుకపాడుకు చెందిన మున్నంగి ఏసోబు 28వ వర్ధంతి సందర్భంగా మున్నంగి ఏసోబు,వజ్రమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు రిటైర్డ్. ప్రిన్సిపాల్ మున్నంగి ఇమ్మానియేల్, శాంతకుమారి రూ.5 వేలు నగదు బహుమతిని సోమవారం అందజేశారు. పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన గోగులమూడి అన్విత(470/600)కు ఈ నగదు బహుమతిని ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్ చేతులు మీదు గా అందజేశారు. ఈ సందర్భంగా దాత ఇమ్మానియేలు మాట్లాడుతూ పేదరికంతో ఎవరూ విద్యకు దూరం కాకూడదన్నారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాల, బాలికలు బాగా చదివి. ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రులు. తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని కోరారు. గ్రామసర్పంచ్ కాటూరి వరప్రసాద్ మాట్లాడుతూ చదువుతోనే మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంసిహెచ్ అనిత, ఉపాధ్యాయులు, అమ్మన్న అనంతయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15లకే భోజనం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సహాయ ఫౌండేషన్ చేపట్టిన 15/- భోజనం కార్యక్రమం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పేద ప్రజల దీవెనలు, బందరు ప్రజల ఆశీస్సులతో దిగ్విజయంగా కొనసాగుతుంది. సోమవారం డా. ప్రసన్న రౌతుల పుట్టిన రోజు సందర్భంగా వారి బాబాయి రౌతుల ప్రసాద్ పేదలకు బోజనాలను అందించారు. ఈ కార్యక్రమం లో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ బాషా, మహిళ విభాగం కార్యదర్శి నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కాసం ఫ్యాషన్ షాపింగ్ ప్రారంభం

## మాల్‌ను ప్రారంభించిన హీరోయిన్ నభా నటేష్







**జగ్గయ్యపేట జూలై 22 మేజర్ న్యూస్ :** కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్స్ గ్రూప్ వారి నూతన బ్రాంచ్ అతి పెద్ద వస్త్రాలయం సోమవారం ఆంధ్రలో 12వ బ్రాంచ్ ఉదయం 11 గంటలకు పట్టణంలో అంగరంగ వైభవంగా ఇస్మార్ట్ శంకర్, డార్లింగ్ ఫేమ్ హీరోయిన్ నభా నటేష్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి కాసం షాపింగ్ మాల్ అని ఆమె అన్నారు. ఈ షాపింగ్ మాల్ నా చేతులు మీదగా ప్రారంభించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. గతంలో నేను ప్రారంభించిన భద్రాచలం లో ఉన్న కాసం ఫ్యాషన్ షాపింగ్ మాల్ మంచిగా అభివృద్ధి చెందుతుంది అలాగే ఈ షోరూం కూడా అభివృద్ధి చెంది యాజమాన్యానికి మంచి లాభాలు తెచ్చి పెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ పట్టణంలో ఇంత పెద్ద షోరూం పెట్టడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ షాప్ పెట్టడం వల్ల కోదాడ, నందిగామ విజయవాడ వెళ్ళే పరిస్థితి ఉండదు అని అన్నారు. అనంతరం జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తమ్ముడు శ్రీరాం చినబాబు మాట్లాడుతూ యాజమాన్యం ఇంత సాహసం ఇక్కడ ఇంత పెద్ద షోరూం పెట్టడం వల్ల పట్టణం వస్త్ర రంగంలో మంచి పేరు ప్రఖ్యతలు వస్తాయి అని అన్నారు. పట్టణానికి చుట్టూ ఎక్కువ పల్లెటూరులు ఉండటం వల్ల ఈ షోరూం మంచి అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. యాజమాన్యం మాట్లాడుతూ గతంలో హన్మకొండ, పరకాల, వికారాబాద్, షాద్ నగర్, జమ్మికుంట, భద్రాచలం, మహబూబాబాద్ పాల్వంచ సదాశివపేట శంకర్ పల్లి గద్వాల్ ఇప్పుడు మన జగ్గయ్య పేట పట్టణంలో కొత్త హంగులతో ఫ్యాషన్ రంగంలో వెరైటీ మోడల్స్ తో సోమవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందన్నారు. ఫ్యాషన్ రంగంలో దాదాపు 78 ఏళ్ల చరిత్ర కలిగిన ఏకైక షాపింగ్ మాల్స్ నుండి తెలంగాణ లో ఈ సరికొత్త 12వ షాపింగ్ మాల్ మన జగ్గయ్య పేట బస్ డిపో పక్కన కోదాడ రోడ్ ప్రారంభం కాబోతుంది అని తెలియజేయడానికి ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నాము. అన్ని హంగులతో సిద్ధమైన బట్టల షోరూం సోమవారం హీరోయిన్ నభా నటేష్ (ఇస్మార్ట్ శంకర్, డార్లింగ్ సినిమా ఫేమ్) చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. అతిరథ మహారథులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్న పిల్లల నుండి పెద్ద వాళ్ళ వరకు శారీస్, డ్రెస్సెస్, కిడ్స్ వేర్,మెన్స్ వేర్ ఇలా అన్ని ఒకే షోరూం లో మీకు లభిస్తాయి ..ఓన్ స్టాప్ డెస్టినీగా చెప్పొచ్చు అని తెలిపారు. కాసం గ్రూప్ చరిత్ర సంవత్సరాల నాటిది, వారి మొదటి స్టోర్ 1945 సంవత్సరంలో వరంగల్‌లో ప్రారంభించబడింది. తెలంగాణలోని వరంగల్‌లో ఉన్న కుటుంబ నేతృత్వంలోని గ్రూప్, ఇప్పుడు 78 ఏళ్లుగా పురుషులు, మహిళలు, పిల్లల కోసం ఫ్యాషన్ వేర్ రంగంలో తనకంటూ ఒక ఉన్నతమైన ఖ్యాతిని సంపాదించుకుంది ఫ్యామిలీ అంతా కలిసి షాపింగ్ చేసుకునేలా ప్రతి స్టోర్‌లో మహిళలకు,మగవాళ్ళకు, చిన్నపిల్లలకు అందరికి లేటెస్ట్ కలెక్షన్స్ సరసమైన ధరలతో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రముఖ సినీ తార నభా నటేష్ (ఇస్మార్ట్ శంకర్, డార్లింగ్ సినిమా ఫేమ్) చేతుల మీదుగా ఈ న్యూ 12వ స్టోర్ లాంచ్ ప్రారంభించారు. మీరు నాణ్యమైన, నమ్మకమైన షాపింగ్ అనుభూతి గురుంచి ఎదురు చూస్తున్నారా, మీ కళలు కన్న షాపింగ్ అనుభవాన్ని, మీ గద్వాల్ లో అందించడానికి వస్తుంది కాసం ఫ్యాషన్స్ .మీ అందరికి తెలుసు కాసం గ్రూప్ గత 5 దశాబ్దాలుగా వస్త్ర ప్రపంచంలో తెలంగాణ లోనే ప్రసిద్ధి గాంచిన సంస్థ. నాణ్యత, నమ్మకం, షాపింగ్ అనుభూతి వీరి ప్రత్యేకత. కాసం ఫ్యాషన్స్ గత కొంత కాలంగా ఫ్యామిలీ షాపింగ్ రంగంలో సరికొత్త ట్రెండ్స్ ని అందిస్తూ అత్యంత ఆదరణ పొందిన షాపింగ్ మాల్ గా ఆంధ్ర %ಡ% తెలంగాణ అంతటా అగ్రగామిగా నిలుస్తుంది. అద్భుతమైన సారీస్/కిడ్స్/మెన్స్ అండ్ లేడీస్ వేర్ కలెక్షన్స్ తో పాటు అపూర్వమైన షాపింగ్ సౌకర్యం కాసం ఫ్యాషన్స్ వారి ప్రత్యేకత. కాసం ఫ్యాషన్స్ గురుంచి మరిన్ని వివరాలకు కాసం ఫ్యాషన్స్ వెబ్సైట్, ఇన్స్టాగ్రామ్ పేజీ ని ఫాలో చెయ్యండి అని కాసం యాజమాన్యం కాసం మల్లికార్జున్ కాసం నమశ్శివాయ కాసం కేదారినాథ్ కాసం శివప్రసాద్, పిఆర్ఓ దాట్ల రఘు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జన సంద్రం మధ్య ప్రారంభించడం జరిగింది.

# వెంకన్నకు మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు



**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలని మొక్కిన మొక్కులు తీర్చిన శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కు వ్యాపారవేత్తలు సమర్పించారు. సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేసినేని శివనాథ్ (చిన్ని), నందిగామ ఎమ్మెల్యేగా లిశ్రీమతి తంగిరాల సౌమ్య,జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వారు విజయం సాధించిన సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొక్కులు సమర్పించిన ది నందిగామ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త ఏచూరి రాము పలువురు వ్యాపారవేత్తలు స్వామివారిని దర్శించుకున్నారు.

# అమరావతి కాపునాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుగా నరహరి శెట్టి





**విజయవాడ, మేజర్ న్యూస్ :** కాపుల సంక్షేమం,అభివృద్ధికి అమరావతి కాపునాడు కట్టుబడి ఉందని అమరావతి కాపునాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు సంకర సత్యనారాయణ అన్నారు. సోమవారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో అమరావతి కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమరావతి కాపునాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా నరహరిశెట్టి సత్యనారాయణను నియమిస్తు నియామక పత్రాన్ని అందచేశారు అనంతరం సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా కాపు నాయకుడు వంగవీటి రంగా ఆశయాలకు అణుగుణంగా కాపుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తుమన్నారు. 2017 లో కాపు ల అభివృద్ధి కి రిజిస్ట్రేషన్ చేశామని.46 వేల మందికి ఉచితంగా కుల దృవీకరణకు పత్రాలకు మాఖర్చులతో సర్టిఫికెట్లు ఇచ్చి కాపు విధ్యర్ధులకు అండగా నిలిచిమన్నారు. నరహరి శెట్టి సత్యనారాయణ గత నలభై సంవత్సరాలుగా పిళ్ళ వెంకటేశ్వరరావు, ముద్ర గడతో,మాతో కలసి కాపుల అభివృద్ధి కోసం కృషి చేశారని తెలిపారు. వారి సేవలు ఇంకా కొనసాగాలని వారిని గౌరవ అధ్యక్షులు గా నియమించామని తెలిపారు.

అనంతరం నరహర శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ సిటి కాపు నాడు అధ్యక్షులుగా పని చేశామని రాజశేఖర్ రెడ్డి కాపు సంఘ విధ్యార్ధులకే కాక బడుగు బలహీన వర్గాలకు,అండగా నిలుస్తామని,కాపు పేద విధ్యార్ధులకు పుస్తకాలు అంద చేస్తామని తెలిపారు.అనంతరం అమరావతి కాపు నాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నరహరిశెట్టి సత్యనారాయణను పూల దండలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి కాపునాడు రాష్ట్ర సెక్రటరీ జోన్నలగడ్డ రవీంద్ర నాథ్, జనరల్ సెక్రటరీ ఘంటా ఫణికుమార్,జనరల్ సెక్రటరీ వీర్ల జ్యోతిబసు,జనరల్ సెక్రటరీ చల్ల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సింహాద్రి జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ శాసనసభ్యులు సింహాద్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సింహాద్రి రమేష్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వైసిపి కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గొరుముచ్చు ఉమా, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావులు కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ శాసనసభ్యులుగా సింహాద్రి అందించిన సేవలను కొనియాడారు. అధికారంతో సంబంధం లేకుండా ఎల్లవేలలా ప్రజలకు అందుబాటులో ఉండే నేత సింహాద్రి రమేష్ బాబు అని చెప్పారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని రోగులకు సూపరిడెంట్ డాక్టర్ జయకుమార్‌తో కలిసి రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి గాజుల జయ గోపాల్, మండల యూత్ కన్వీనర్ చింతలపూడీ బాలు, ఎం.పి.టి.సిలు దిడ్ల కిరణ్, తోట గణేష్, రాధా రంగ మిత్ర మండలి దివి యూనిట్ అధ్యక్షులు రాజనాల మాణిక్యాలరావు లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కనుల పండుగగా స్వామి వారి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వారి శాంతి కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని శాంతి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి శాంతి కళ్యాణం తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్త యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు



రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గత ప్రభుత్వ అప్రజాస్వామిక పాలన వలన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాం

రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నాం

రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**మచిలీపట్నం జులై 22 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజల సంక్షేమము, అభివృద్ధి రెండు కళ్ళుగా పనిచేస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం మంత్రి మచిలీపట్నం రహదారులు భవనాలు అతిథి గృహంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం అప్రజాస్వామిక పాలన వలన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, వ్యవసాయ పరంగా, ఉపాధి పరంగా అన్ని రంగాల్లో ఒక భరోసా కల్పించాలని తపనతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను చిత్తశుద్ధితో నెరవేర్చేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు అందే సౌకర్యాలను ఎలాంటి మోసాలు జరగకుండా బాధ్యతగా అందించాలని రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగితే తప్పకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు బదులిస్తూ మంత్రి టిడ్కో ఇల్లు ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా చక్కగా 80 నుంచి 85 శాతం పూర్తి చేశారని గత ప్రభుత్వం వాటిని పాడుపడేలా చేసిందని తాము త్వరలో వచ్చే ఒకటిన్నర సంవత్సరంలోగా అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ ప్రకారం అన్ని వసతులు కల్పించి ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. పేదల కోసం ప్రకటించిన 20 లక్షల ఇళ్లలో ఇప్పటివరకు 6.80 ఇల్లు నిర్మించరన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లను మంజూరు చేసిందన్నారు. వాటికి 50 వేల నుంచి 2 లక్షల రూపాయల వరకు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించిందన్నారు. వాటికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోనికి తీసుకొని పూర్తిస్థాయి బడ్జెట్ను త్వరలో ప్రవేశపెడతామన్నారు మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగి రికార్డులు కాలిపోయిన సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి డిజిపిని అక్కడికి పంపించారని, విచారణ జరుగుతుందన్నారు నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరలో నేర రహిత ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతామన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ పై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. పాత్రికేయులకు అక్రిడేషన్లు ఇతర న్యాయమైన కోరికలు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఆమోదించేలా చూస్తామన్నారు. సమాచార శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామన్నారు. గృహ నిర్మాణ శాఖలో పేదవారికి గృహాలు దక్కేలా చూస్తామని ఎక్కడ అవినీతి అక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.







# మంత్రిని కలిసిన జిల్లా అధికారులు

**మచిలీపట్నం జులై 22 మేజర్ న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మచిలీపట్నం రహదారులు భవనాల అతిథి గృహానికి సోమవారం సాయంత్రం చేరుకోగా వారిని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా పోలీస్ అధికారి గంగాధర్ రావు జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు ఆర్డిఓ ఎం వాణి హౌసింగ్ పీడీ సూర్యనారాయణ, సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఏం పద్మావతి పార్వతి డిఎస్ఓ పార్వతి తదితర జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్ప గుచ్చాలు అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన, అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, శాంతిభద్రతలు తదితర అంశాలపై వారిని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.





## పోలవరం కాలువ వద్ద మృతదేహం



**గన్నవరం, జూలై 22, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం సూరంపల్లిలో పోలవరం కాలువ వద్ద సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు గన్నవరం పోలీసులు తెలిపారు. సూరంపల్లి వీఆర్వో పోలవరం కాలువ వద్ద మృతదేహం ఉందని తెలపడంతో.. సమాచారం అందుకున్న పోలీసులు వెళ్లి పరిశీలించి 35- 40 ఏళ్ల మధ్య వయసు ఉన్న మృతదేహం లభ్యమైందని సీఐ ప్రసాద్ తెలిపారు. ఈ ఫోటోలోని వ్యక్తి ఎవరికైనా తెలిస్తే గన్నవరం పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని కోరారు.

## వేకనూరులో విషాదఛాయలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వేకనూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ ఏడుకొండలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గన్నవరం సమీపంలోని చైతన్య కళాశాల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుకొండలు తీవ్ర గాయాలుపాలైయ్యారు. చైతన్య కళాశాలలో చదువుకుంటున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్ళిన ఏడుకొండలు రోడ్డు దాటే క్రమంలో అతివేగంగా దూసుకువచ్చిన ఒక కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలకు గురికాగా స్థానికులు హుటాహుటినా స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఫలితం లేక మృతి చెందాడు. దీంతో ఏడుకొండలు మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టమార్టమ్ అనంతరం ఏడుకొండలు మృతదేహాన్ని స్వగృహం అయిన వేకనూరుకు తరలించే ఏర్పాటు చేశారు. మృతుడు ఏడుకొండలు జనసేన పార్టీ నాయకుడు గుడివాక శివరాంకు దగ్గర బంధువు. ఏడుకొండలుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పలువురు ఏడుకొండలు మృతదేహాన్ని సందర్శించి, నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పాత్రికేయులు సూర్యనారాయణరావుకు

## ఘన సన్మానం




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ సివారు బందలాయిచెరువుకు చెందిన పాత్రికేయుడు గొరుముచ్చు సూర్యనారాయణ రావును ఘనంగా సత్కరించారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానెల్ నిర్వహించి కవితల పోటీలలో సూర్యనారాయణ రావు ద్వితియ స్థానం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ప్రస్ క్లబ్‌లో ఎపియుడ బ్యూజె దివి యూనిట్ ఆధ్వర్యంలో సూర్యనారాయణరావును ఘనంగా సత్కరించారు. సీనియర్ పాత్రికేయులు దివి సారంగపాణి అయ్యంగార్ ఎపియుడబ్యూజె జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్, ప్రస్‌క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, ఐజెయు సభ్యులు పెరవలి రవి శేఖర్‌లు సూర్యనారాయణ రావుకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం సూర్యనారాయణరావుకు నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సారంగపాణి అయ్యంగార్ మాట్లాడుతూ జర్నలిజంతో పాటు సాహిత్యంలో సూర్యనారాయణ రావు మంచి పేరు తెచ్చుకోవడం దివిసీమ జర్నలిస్ట్‌లకు గర్వకారణం అన్నారు. ఎంతో సౌమ్యుడిగా పేరొందిన ఆయన భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎపియుడబ్యూజె దివి యూనిట్ కార్యదర్శి గట్టిపాటి సుదీర్ బాబు, సంఘం జిల్లా నాయకులు పైడిపాముల అశోక్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ వి నాగేశ్వరరావులతో పాటు 6 మండలాలకు చెందిన ఎపియుడబ్యూజె నాయకులు పాల్గొన్నారు.

## పెడన ఘటన సున్నితంగా పరిష్కరించండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పెడనలో జరిగిన సంఘటనను సున్నితంగా పరిష్కరించాలని కృష్ణాజిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ విషయంలో నెలకొన్న వివాదంపై సంబంధిత అధికారులు ఇరువర్గాల పట్ల స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. విగ్రహ విషయంలో రాజకీయ నాయకుల దోక్యం తగదని, ఈ వివాదాన్ని పార్టీలకు ఆపాదించే ఆలోచన విరమించుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా న్యాయస్థానాలను దిక్కరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాతకు అవమానం కలిగే విధంగా వ్యవహరించిన వారికి దాని పర్యావసనం ఏ విధంగా ఉంటుందో అధికారులే తెలియచేయాలన్నారు. అవగాహన లేమితో నిమ్మన వెనుకబడిన సామాజిక వర్గాల ఐక్యతను విచ్ఛిన్నం చేసే సంఘ విద్రోహులకు కనువిప్పు కలిగేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని దోవా కోరారు. స్థానిక ఇరువర్గాల ప్రజలు న్యాయస్థానాలపై నమ్మకం ఉంచి చట్టాలను గౌరవించి ముందుకు నడవాలని భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించే చర్యలు మానుకోవాలని ఇరువర్గాలకు పిలుపునిచ్చారు.

## బాల శివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** బాలశివ శంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోల్లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణా నదీ నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్‌కు క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం, గ్రీష్మ ఋతువు, ఆషాడ మాసం, బహుళపక్షం పాడ్యమి తిధిని పురస్కరించుకుని సోమవారం ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వామి వారికి నవవిధ అభిషేకాలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. ముందుగా స్వామి వారిని కృష్ణానదీజలాలతో అభిషేకించారు. ఆలయ అర్చకులు కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు గోత్రనామాలతో పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ నుండే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణపతి కుమారస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి నాగేంద్రస్వామి వారి పుట్టలో పాలు పోసి పూలు, పండ్లతో పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మీ స్వయంగా పర్యవేక్షించారు.

## మామిడి తోటలు, నర్సరీలను పరిశీలించిన జిల్లా ఉద్యానశాఖ అధికారులు



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు మండలం తుక్కులూరు మోర్సపూడి గ్రామాలలో సోమవారం మామిడి తోటలను, నర్సరీలను జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎస్ రామమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో నారు పెంపకంలో చీడ పేడలు లేకుండా పెంచాలన్నారు. నర్సరీలలో మొక్కలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశించారు. అలాగే మామిడి తోటల్లో కొమ్మ కత్తిరింపులు చేసి, ఎరువుల యాజమాన్యం పద్ధతులు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిని ఆర్ హేమ, ఆర్బికే సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయి మామిడికి గడ్డు రోజులు




**నూజివీడు, మేజర్ న్యూస్:** ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన నూజివీడు మామిడికి గడ్డు పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి బి ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రపంచ మామిడి దినోత్సవం ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో నూజివీడు అమర్ భవన్ లో ఏలూరుజిల్లా రైతుసంఘం అధ్యక్షులు టి సోమశేఖర అధ్యక్షతన మామిడి రైతుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉందన్నారు. నూజివీడు ప్రాంత మామిడి పండ్లలో రారాజు అన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మామిడి రైతాంగం నష్టాలు సవి చూడటం బాధాకరమన్నారు. ప్రతికూల వాతావరణంలో కూడా మామిడి సాగు చేసి పంట అమ్ముకోవడానికి కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సి వస్తుంది అన్నారు. నష్టాల బారిన పడకుండా రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘం నాయకులు వ్యాపారులు సంఘటితంగా సమస్య పరిష్కార కృషి చేయాలి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మామిడి పరిశోధన కేంద్రాలు విస్తృత పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మామిడి పరిశోధన స్థానం శాస్త్రవేత్త కనకమహాలక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ, గోదావరి జిల్లాలో 63వేల హెక్టర్ల పైగా మామిడి సాగు చేస్తున్నారన్నారు. మామిడి రైతాంగం నాణ్యమైన పంటతో పాటు అధిక దిగుబడి సాధించాలంటే కొమ్మ కత్తిరింపు, అలాగే కొత్తగా మామిడి సాగు చేసేవారు ఎకరాకు 200 నుండి 300 వరకు మొక్కలు నాటడం మంచిదన్నారు. నీరు తడులు వేసే సమయంలో ఎరువులు కలిపి అందిస్తే మంచిదన్నారు. సెప్టెంబర్ మాసం నుండి జింక్, బోరాన్, పొటాషియం నైట్రేట్, పొటాషియం సల్ఫేట్ మామిడి సాగుకు అందిస్తే మంచిదన్నారు. అలాగే మామిడికాయలకు కవర్లు తొడగటం వల్ల పంటలో నాణ్యత పెరుగుతుందన్నారు. నూజివీడు రైతాంగం సంయుక్తంగా నాణ్యమైన పంట అందించాలని లక్ష్యం పెట్టుకోవాలన్నారు. నూజివీడు చిన్న రసాలకు జాతీయస్థాయిలో సర్టిఫికెట్లు తీసుకొచ్చి పేటెంట్ హక్కులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మామిడి రైతాంగం ఎప్పుడైనా పరిశోధన స్థానానికి వచ్చి తమ సందేహాలను అడిగి పరిష్కార మార్గాలను తెలుసుకోవచ్చన్నారు. అనంతరం రైతుల సందేహాలకు శాస్త్రవేత్త కనకమహాలక్ష్మి సమాధానమిచ్చారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతాంగం కాలానుగుణంగా వచ్చే మార్పులు అందిపుచ్చుకొని కొత్త మెలకువలతో నాణ్యమైన పంటను పండించాల్సి ఉందన్నారు. అలాగే మామిడి పంట సమయంలోనే ఉపాధి హామీ పథకం ప్రారంభమవుతున్నందున కూలీల కొరత ఏర్పడుతుందని అందుకు ప్రభుత్వం మామిడి కోతలను ఉపాధి హామీకు అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటా పంచల జమలయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు దేగ ప్రభాకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, రైతు సంఘం నాయకులు కొమ్మన నాగేశ్వరరావు, చలసాని వెంకట రామారావు, సిపిఐ ఎంఎల్ నాయకులు హరినాథ్, ఉద్యానశాఖ ఏడి రామమోహన్, వ్యవసాయశాఖ ఏడి విద్యాసాగర్, సిపిఐ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యలో బాలికల విద్యార్థుల నమోదు గురించి లోక్ సభలో ప్రశ్నించిన ఎంపీ బాలశౌరి



**మచిలీపట్నం, మేజర్ న్యూస్:** సోమవారం ఢిల్లీలో ప్రారంభం అయిన పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర విద్యాశాఖ మంత్రిని ఉన్నత విద్యలో బాలికల విద్యార్థుల నమోదు గురించి ప్రశ్నించారు. ఉన్నత విద్యలో బాలికల నమోదు 2 కోట్లు దాటిందనేది నిజం కాదా, అలా అయితే, దాని వివరాలు, రాష్ట్రాల వారీగా, ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో ఉద్యోగాలు/ప్లేస్‌మెంట్ కోసం ఉన్నత విద్యను పూర్తి చేసిన బాలికల డేటాను ప్రభుత్వం సంకలనం చేసిందా అని, అలా అయితే, దాని వివరాలు, రాష్ట్రాల వారీగా, ఉన్నత విద్యను పూర్తి చేసిన బాలికలకు ప్రభుత్వం ఇంటర్న్‌షిప్‌లను ఏ విధంగా సులభతరం చేస్తుంది అనేవి వివరించమని కోరడం జరిగింది. ఇందులకు గాను కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుంకతా మజుందార్ దిగువ తెలిపిన విధంగా వ్రాత పూర్వక సమాధానం ఇచ్చి ఉన్నారు. ఆల్ ఇండియా సర్వే ఆన్ హయర్ ఎడ్యుకేషన్ సర్వే ప్రకారం 2014-15 సంవత్సరం లో 1.57 కోట్లు ఉన్న బాలికల సంఖ్య 32 శాతం వృద్ధి రేటుతో 2021-22 సంవత్సరానికి 2.07 కోట్లుగా పెరగడం జరిగింది అని, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హైఎడ్యుకేషన్ ఉన్నత విద్య అభ్యశిస్తున్న వారికి ఉద్యోగాల కల్పన విషయమై ఎటువంటి చర్యలు తీసికొనబడి ఉండలేదు.

యువత ఉపాధిని మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత. ఈ దిశగా, జాతీయ విద్యా విధానం 2020, సంపూర్ణ విద్యలో భాగంగా, అన్ని ఉన్నత విద్యా సంస్థలలో విద్యార్థులకు స్థానిక పరిశ్రమలు, వ్యాపారం, కళాకారులు, చేతివృత్తుల వ్యక్తులు మొదలైన వారితో ఇంటర్న్‌షిప్‌ల కోసం అవకాశాలను అందించాలని భావిస్తోంది. భారతీయ సాంకేతిక విద్యను ప్రపంచ ప్రమాణాలతో సమలేఖనం చేయడం, దాని విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడడం కోసం, ఏఐసీటీఈ భారతదేశం అంతటా సాంకేతిక విద్యాసంస్థలకు పాఠ్యాంశాల్లో భాగంగా ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసే కొత్త ఇంటర్న్‌షిప్ విధానాన్ని రూపొందించిందని కేంద్ర విద్యా సహాయ మంత్రి తెలియచేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలు నమోదైన 14 ఫిర్యాదులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో, ఈ సోమవారం 14 ఫిర్యాదులు నమోదయాయని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ ఎ మహేష్ మాట్లాడుతూ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత సంబంధిత శాఖాధిపతులు ఆ సమస్యకు ఖచ్చితమైన పరిష్కారాలు ఇచ్చేటట్టుగా చూడాలని, వచ్చిన ఫిర్యాదు పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక సంబంధించినవి ఉన్నాయని తెలిపారు. టౌన్ ప్లానింగ్ 9, ఇంజనీరింగ్ 3, ప్రజా ఆరోగ్య శాఖ, పి వో యు సి డి సంబంధించినవి ఒకటి ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఇంచార్జి కమిషనర్ డాక్టర్ ఏ మహేష్ తో పాటుగా అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, చీఫ్ సిటీ ప్లానెట్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, జాయింట్ డైరెక్టర్ అమృత్ లత పాల్గొన్నారు.

# యోగానంద శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి ముగిసిన పవిత్రోత్సవాలు





**జగ్గయ్యపేట : జూలై 22 మేజర్ న్యూస్ :** మండలంలో వేదాద్రి గ్రామంలో పావన కృష్ణానది తీరంన ప్రసిద్ధ పుణ్య క్షేత్రం స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం నందు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.యల్. ఇందిరా దత్తు అద్వర్యంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన క్రోధినామ సంవత్సర ఆషాడ శుద్ధ త్రయోదశి శుక్రవారం నుండి జరుగు పవిత్రోత్సవంలలో భాగంగా ఆషాడ బహుళ పాడ్యమి సోమవారం ఉదయం గం.7.00 ల నుండి విస్వక్సేనపూజ, పుణ్యాహవచనం, పూర్ణాహుతి కార్యక్రమముల, శ్రీవారికి పవిత్ర అవరోహణ కార్యక్రమములు అనంతరం శ్రీ స్వామి వారి కళ్యాణము ఆగమ ప్రవర కీ.శే. అగ్నిహోత్రం శ్రీనివాసచార్యులు, ప్రొఫెసర్ శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం, తిరుపతి వారి శిష్యబృందం వారిచే, దేవస్థాన వంశపారంపర్య అర్చకులు వేదాంతం వంశీకుల పర్యవేక్షణలో ఘనంగా జరుపబడినవి.

ఈ కార్యక్రమంలలో దేవస్థాన వంశపారంపర్య ప్రతినిధి కెసిపి నుండి పాటిబండ్ల రామ్ ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కళ్యాణం వీక్షించినారు. డాక్టర్ వి.యల్.ఇందిరాదత్తు, వంశపారంపర్య ధర్మకర్త సౌజన్యంతో పవిత్రోత్సవ కార్యక్రమంలకు పూజ సామాగ్రి, ప్రసాదములు, ఋత్విక్కులకు భోజన సామాగ్రి, పూలు, పూల దండలు, మండపం అలంకరణ, వస్త్రములు సమర్పించినారని దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరపరపు హేమలతదేవి తెలియజేసారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతులు

**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల కూటమి ప్రభుత్వం పెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంలో పురపాలక సంఘ కార్యాలయంలో అనేకమంది తమ సమస్యలకు సంబంధించిన వినతులు అందించారని మున్సిపల్ కమిషనర్ బి .వెంకటరామయ్య తెలిపారు. ఈ మేరకు పురపాలక సంఘ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా కమిషనర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణంలో వివిధ సమస్యలపై ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకు అనేక వినతులు అందించారని సత్వరమే వాటిపై దృష్టి సారించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు ఉన్నారు.

## ప్రేమాంజలి ఆధ్వర్యంలో నిరుపేదల పిల్లలకు ఉచిత వస్త్రాల బహుకరణ



**పెడన ,మేజర్ న్యూస్ :** పట్టణంలో గల ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా నిరుపేదల పిల్లలకు సుమారు 60 మందికి ఉచితముగా వస్త్రాలు అందించామని ఆ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ అన్నారు. ఈ మేరకు తమ స్పెషల్ సర్వీస్ సెంటర్ నందు పిల్లలకు ఉచితంగా వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా సిస్టర్ హెలెన్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ తమ సోషల్ సర్వీస్ సెంటర్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ,దీనిలో భాగంగానే నిరుపేద పిల్లలకు ఉచితంగా బట్టలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. అంతేగాక తమ సర్వీస్ సెంటర్ ద్వారా ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ సభ్యులు స్థానికులు తదితరులు ఉన్నారు.

## సాయినాధునికి భక్తులు రుద్రాక్షమాల సమర్పణ





**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని శ్రీకృష్ణ సాయి ధ్యాన మందిరానికి భక్తులు సోమవారం వెండి రుద్రాక్ష మాలను సమర్పించారు. పురిటిగడ్డ గ్రామానికి చెందిన బెజవాడ ధర్మారావు అల్లుళ్లు – కుమార్తెలు అంకిశెట్టి శివ సుబ్రహ్మణ్యం– నాగలక్ష్మి, నంబూరి శివనాగరాజు–కల్పనలు సాయిబాబా అలంకరణ కోసం రూ.లక్షా ఐదువేల విలువ చేసే వెండి రుద్రాక్ష మాలను సమర్పించారు. ఆలయంలో బాబావారికి ప్రత్యేక పూజలు చేసి రుద్రాక్ష మాలను బాబావారికి అలంకరించారు. దాతలను ఆలయ ట్రస్టీ నాదెళ్ల శివరామకృష్ణ సత్కరించారు.

## జర్నలిస్టుల శ్రేయోభిలాషి డాక్టర్ మల్లికార్జునకు ఏపీఎంపీఏ నేతల శుభాకాంక్షలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేసిన ఐఏఎస్ అధికారి డాక్టర్ ఎ.మల్లికార్జున ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏ పి ఎం పి ఏ) రాష్ట్ర నాయకులు సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో విశాఖ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన డాక్టర్ మల్లికార్జున అక్కడి జర్నలిస్టుల సంక్షేమానికి విశేష కృషి చేశారని వారు పేర్కొన్నారు. నేడు స్థానిక తడిగడప లోని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గా, వెనకబడిన తరగతుల సహకార సంస్థ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏపీఎంపీ ఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాష్ట్ర నాయకులు మత్తి శ్రీకాంత్, అల్లాడ రామాంజనేయులు, పసుపులేటి చైతన్య, కోటేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఆరోగ్యశ్రీ సీఈఓ గా, విశాఖ కలెక్టర్ గా సమర్థవంతమైన బాధ్యతలు నిర్వహించి బీసీ కార్పొరేషన్ కు డైరెక్టర్ గా ప్రతిష్టాత్మకమైన బాధ్యతను చేపట్టిన డాక్టర్ మల్లికార్జున ను ప్రత్యేకంగా అభినందించారు.



## ఆలయ పునర్నిర్మాణానికి భూరి విరాళం

**జగ్గయ్యపేట : జూలై 22 మేజర్ న్యూస్ :** పట్టణంలో పాలేటి ఒడ్డున వేంచేసి ఉన్న పంచాయతన క్షేత్రం మఠం శివాలయం పునర్నిర్మాణానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కుంచపు కొండ 1,00,116 రూపాయలు, విజయ నగరం జిల్లా రాజాం మండలం కు చెందిన మామిడి పాక నాగరాజు, రాజాబాబు 50,100, రూపాయలు, జగ్గయ్యపేట ప్రముఖ వ్యాపారవేత్త అప్పన్న భాస్కర్ 25,100 రూపాయలు విరాళంగా ఆలయ ప్రైవేట్ కమిటీ సభ్యులకు అందజేశారు.

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట జూలై 22 మేజర్ న్యూస్ :** విజయవాడ పోలీసు కమిషనరేట్ కొత్త సిపిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి. రాజశేఖర బాబు ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్య పనుల విషయములో నిర్లక్ష్యం వద్దు



**పెడన మేజర్ న్యూస్ :** ఇటీవల భారీ వర్షాలు కురిసి తగ్గిన నేపథ్యంలో పట్టణంలో ఎక్కడా కూడా పారిశుధ్య పనుల విషయమును కార్మికులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని మున్సిపల్ కమిషనర్ బైగాని వెంకటరామయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలపై ప్రధాన రోడ్లు, హెూటల్లు, రోడ్డు మార్జిన్లు, వెంబడి పిచ్చి మొక్కలను శుభ్రం చేయించి సూచనలు చేశారు, బంటుమిల్లి రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపది కను పరిశీలించి ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా వర్షాలతో దుర్గంధం వెదజల్లుతున్న ప్రాంతాల్లో సున్నం చల్లించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆయనతోపాటు సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొండని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట జూలై 22 మేజర్ న్యూస్ :** పట్టణంలో 14వ వార్డు విలియం పేటకు చెందిన మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండ ఇటీవల బైక్‌పై నుండి పడి కాలు ఫ్రాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) సోమవారం విలియంపేటలో వారి గృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సకాలంలో కౌంటర్ ఫైళ్ళు, అప్పీలు దాఖలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో కౌంటర్ ఫైళ్ళు, అప్పీలు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించి కోర్టు కేసులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆ వారంలో ఉన్న కోర్టు కేసుల గురించి చర్చించడం జరుగుతుందని, ఏదైనా కోర్టు ఉత్తర్వులు ఉంటే అమలు చేయాలని, లేదా కౌంటర్లు గాని, అప్పీళ్లు దాఖలు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. ఈ వారంలో 23 కేసులు ఉన్నాయని అందులో ప్రధానంగా రెవెన్యూ, జలవనుల శాఖ, పౌరసరఫరాల సంస్థ, డిపిఓ అటవీ తదితర శాఖలు ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు, వారి సిబ్బంది వలన తప్పిదం జరిగితే ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కోర్టు కేసుకు సంబంధించి ప్రాథమిక దశలోనే ప్రభుత్వ ఉత్తర్వులు గాని, సూచనలు గాని కోర్టుకు అందజేసిన యెడల కోర్టు వారు ఆ కేసును అనుమతించరన్నారు. మధ్యంతర ఉత్తర్వులు వచ్చిన యెడల వాటిని అమలు చేసి పక్కాగా రికార్డు చేసుకోవాలన్నారు. చివరి ఉత్తర్వులు వచ్చాక దానిని అమలు చేయడం గాని లేదా అప్పీలుకు పోవాల్సి వస్తే సకాలంలో అప్పీలు వేయాలన్నారు. కోర్టు ధిక్కరణ ఎట్టి పరిస్థితుల్లోనూ కాకూడదని స్పష్టం చేశారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబంధించి 16 కేసులు ఉన్నాయని వాటిని సకాలంలో అమలు చేయాలన్నారు. వచ్చే సమావేశానికి శాఖల వారీగా పెండింగ్లో ఉన్న కోర్టు కేసులు జాబితా సిద్ధం చేయాలన్నారు. తాను కోర్టుకు హాజరయ్యే పరిస్థితి తీసుకుని రావద్దని హెచ్చరించారు. అలాగే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, ఆర్డీవో ఎం వాణి, జడ్పీ సీఈవో ఆనంద కుమార్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీత బాయి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేమా సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా మొండితోక జన్మదిన వేడుకలు



**కంచికచర్ల జూలై 22 మేజర్ న్యూస్ :** మంచి మనిషి,మనసున్న వ్యక్తి డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కంచికచర్ల పట్టణ వైసీపీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పుట్టిన రోజు వేడుకలు సురేష్ బాబు అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సురేష్ కేక్ కట్ చేసి జగన్మోహనరావు కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనసున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు కి అధికారం ఉన్న లేకున్నా ఎప్పుడూ అండగా ఉంటామని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అయిన వెన్నంటి ఉంటామని తెలిపారు. అనంతరం అందరికీ కేకు, స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు మాడుగుల మధు మాజీ మార్కెటింగ్ యార్డ్ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, బూత్ కన్వీనర్లు తంగిరాల సుజినీ,దాసరి రాంబాబు, మురిమూరి పాండు రంగారావు, వార్డు సభ్యులు బర్రె శంకరావు, గద్దల మహేష్, యాదాల క్రీస్తు రాజు, మాడుగుల ఆంజనేయులు, శ్యామ్,గుగులోత్ శివనాయక్, వేముల గోపి,పొన్నపల్లి శ్రీనివాసరావు,దేవిరెడ్డి శ్రీనివాసరావు 324,ఆకుల రామారావు, దేవిరెడ్డి చంటి,, నాగరాజు,దాదె బుచ్చిబాబు, మండల శివ, బడేటి మల్లీ, రెడ్డి, దూండీ, యర్రంశెట్టి బాలయ్య,బుర్లల చందు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతును ఆర్థికంగా నిలబెట్టే ఆయిల్ పామ్ సాగు ..






**పామర్రు జూలై 22 మేజర్ న్యూస్ :** ఆయిల్ పామ్ తోటల సాగు రైతును ఆర్థికంగా నిలబెడుతుందని, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను పొందగలిగే ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. సోమవారం మధ్యాహ్నం పామర్రు ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై గ్రామస్థాయి ఉద్యాన, వ్యవసాయ శాఖల సహాయ సిబ్బందికి, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయిల్ పామ్ సాగు విధానం, సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రాయితీల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అధిక శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, రైతులకు అధిక లాభాలను తెచ్చిపెట్టే పంటలను సాగు చేసే విధంగా కృషి చేయాలని ఉద్యాన అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగు వివరాలను ఆయన తెలియజేస్తూ సాగు చేపట్టే రైతులకు హెక్టారుకు 143 మొక్కలను వంద శాతం సబ్సిడీతో ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. సాధారణంగా ఒక్కొక్క మొక్క ధర రూ.193 ఉంటుందని, రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయి సబ్సిడీతో ఉచితంగా మొక్కలను అందిస్తుందన్నారు. అదేవిధంగా సూక్ష్మ సేద్యం పద్ధతిపై సాగు చేపట్టే రైతులకు 50 శాతం రాయితీతో డ్రిప్పర్స్, జెట్ పరికరాలను అందిస్తామని అన్నారు. పంట అయిదవ సంవత్సరం నుంచి చేతికి వస్తుందని, ఆ లోపుగా మొదటి నాలుగు సంవత్సరాల వరకు మొక్కలకు ఎరువుల యాజమాన్యం, అంతర పంటల సాగు నిమిత్తం సంవత్సరానికి ఒక హెక్టారుకు రూ.5,625 రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు సాగు చేసుకోవడం ద్వారా ఆదాయాన్ని పొందొచ్చు అన్నారు. ఒకసారి నాటిన మొక్కలతో 40 సంవత్సరాల వరకు 15 రోజులకు ఒకసారి పంటను కోస్తూ నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని, ఖర్చులు పోను హెక్టారులో పంటకు 50 నుంచి 60 వేల రూపాయల వరకు నికర ఆదాయాన్ని రైతులు పొందవచ్చు అన్నారు. ఆయిల్ పామ్ చట్టం అనేది ఉందని, దాని ప్రకారం మార్కెట్లో ధరను నిర్ణయించడం, వివిధ కంపెనీల అంగీకారంతో రైతులకు మొక్కలను సరఫరా చేయడం, పంటను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ అశోక్ కుమార్, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి విజయలక్ష్మి, పతాంజలి ఫుడ్స్, 3ఎఫ్ కంపెనీల ప్రతినిధులు చంద్రబాబు, శరత్, ఎంపీడీవో మద్దిపట్ల భారతి, తహసిల్దార్ పల్లవి, ఉద్యానవన అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలతో తల్లి బిడ్డలకు ఆరోగ్య భరోసా

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ జి.గీతాబాయి ఆదేశాల మేరకు రైలు పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చమ్మనగిరి పేట సచివాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం వారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆరు సంవత్సరముల వయసు కన్నా తక్కువ ఉన్న పిల్లలకు, గర్భవతులకు, తల్లులకు సంబంధించిన సప్లిమెంటరీ న్యూట్రిషన్, బేసిక్ హెల్త్ కేర్, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ లను అందించుటకు నిర్దేశించటమైనదన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆరోగ్య విద్య విస్తరణాధికారి బి. శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ చమ్మనగిరి సచివాలయ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ తల్లులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అతిసారం, నీళ్ల విరోచనాలు వంటి వ్యాధులు రాకుండా పాటించవలసిన ప్రధాన అంశాలైన ఆహారం తయారు చేయుటకు ముందు, పిల్లలకు తినిపించే ముందు, పిల్లలు మలవిసర్జనకు వెళ్ళిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ఆహారం తయారు చేయు నప్పుడు సురక్షితమైన మంచి నీరు ఉపయోగించుట, పరిశుభ్రమైన పాత్రలను వాడుట, ఆహార పదార్థాలు, వంటకాలను తయారుచేసిన తరువాత ఈగలు, ఇతర క్రిమి కీటకాల బారిన పడకుండా వాటిపై సరైన మూతలు పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పిల్లలకు విరోచనాలు, వాంతులు వంటి వాటితో ఎవరైనా బాధ పడుతున్నట్లయితే వెంటనే తమ వద్ద ఉన్న ఓఆర్ఎస్-జింకు కార్నర్ నుండి ఓ అర్ యస్ ద్రావణాన్ని తయారుచేసి పిల్లలకు ఉపయోగించుటతో పాటు దగ్గర్లో ఉన్న ఆరోగ్య సిబ్బందికి సమాచారాన్ని వెంటనే తెలియజేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్య బోధకుడు బి.రాజేంద్ర కుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి పి. మురళి, బి.రాఘవేంద్రరావు యం పి హెచ్ యస్, జె. గంగాభవాని ఏ ఎన్ ఎం, డి. కరుణామృతం ఆశా మొదలైన వారు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సోమవారం ఉదయం కానూరు గ్రామ సబ్ సెంటర్‌లో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ(మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్) అధ్యక్షతన క్షయవ్యాధి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కానూరు గ్రామ ప్రజలను ఉద్దేశించి తగిన జాగ్రత్తలు అనగా క్రమంతప్పకుండా బి.పి., షుగర్ టెస్టు ఖచ్చితంగా 15 రోజులకు ఒకసారి పరీక్షించుకోవాలని, క్షయ వ్యాధి ఉన్న వారు పొగత్రాగడం, మద్యం సేవించడం మానివేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనూష, ఎక్సరే టెక్నీషియన్ శ్రావ్య, హెల్త్ అసిస్టెంట్ గణేష్, గ్రామ కార్యకర్తలు పీత రాము, దివి మహేష్, మోపిదేవి కృష్ణ, బొమ్మిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు స్వీకరించిన ఆర్డీవో రవీంద్ర



**నందిగామ, జులై 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టమ్ ద్వారా సోమవారం నాడు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 6 అర్జీలు వచ్చినట్లు నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ. రవీంద్ర రావు అర్జీలను సంబంధిత ఆదికారులకు సకాలంలో పరిష్కారించ వలసినదిగా తెలియజేసారు.రెవిన్యూ డిపార్ట్మెంట్ -2, మున్సిపల్ డిపార్ట్మెంట్ -2,పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ -1, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ -1 అర్జీలు వచ్చాయని తెలిపారు.